ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

విచారణ లేకుండానే ఉద్యోగులు, స్థానికేతరులకు కేటాయింపులు

భూపంపిణీ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి: ఆర్డీవోకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి వినతి

విశాలాంధ్ర-పులివెందుల: కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి.. ఎటువంటి విచాణ లేకుండా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులందరూ ప్రభుత్వ ఉద్యోగులు, స్థానికేతరులకు భూములను కేటాయించారు.. అర్హులైన నిరుపేదలకు శూన్య హస్తం అందించి అధికారపార్టీ నాయకులు పబ్బంగడుపుకున్నారు.. అవినీతి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు అక్రమ భూ కేటాయింపు వివరాలను స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఆయన ఆర్డీవో వెంకటేసులకు వివరించారు. అనంత రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల 19వ తేదీన కడపలో అసైన్‌మెంటు కమిటీ సమావేశానికి తనకు కూడా ఆహ్వానం అందించారన్నారు. ఈ కమిటీ సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉందన్నారు. అయితే అదే రోజు జెడ్పీ సమావేశం మాత్రమే నిర్వహించి అసైన్‌మెంటు కమిటీ అనదికారికంగా వాయిదా వేశారన్నారు. ఆ తర్వాత అసైన్‌మెంటు కమిటీ సమావేశం పూర్తయినట్లు విజయవాడలో మంత్రి ప్రకటించారన్నారు. అసైన్‌మెంటు కమిటీ ద్వారా భూ కేటాయింపులపై తాము జిల్లా వ్యాప్తంగా ఆరా తీశామన్నారు. ముఖ్యమంత్రి ఇలాఖాకు వస్తే నియోజకవర్గంలో పులివెందుల మినహా మిగిలిన అన్ని మండలాలల్లో అనర్హులకు భూములు కేటాయించినట్లు తెలిసిందన్నారు. వాస్తవంగా ఫేక్ ఆధార్ కార్డును ఉపయోగించి వైసీపీ అనుయాయులకు భూములను అప్పనంగా కట్టబెట్టి నట్లు తాము గుర్తించామన్నారు. చక్రాయపేట మండలంలో మొత్తం 1409 మందికి 2023 ఎకరాలు చొప్పున అనర్హులకు కట్టబెట్టారన్నారు. వీరిలో ఎర్రగుడి గ్రామంలో రాజేశ్వరి, శ్వేతలకు సొంత భూములున్నా అసైన్‌మెంటు కమిటీ ద్వారా భూములను కేటాయించారన్నారు. అలాగే నెర్సుపల్లె గ్రామంలో దుంపల చంద్రకళ అను మహిళకు రెండు సార్లు భూములను పంపిణీ చేయనున్నట్లు రికార్డులు సృష్టించారన్నారు. వీరితో పాటు ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న వారికి కూడా ఫేక్ ఆధార్ ఆధారంగా భూములను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కె ఎర్రగుడిలో ప్రభుత్వ ఉద్యోగి ఓబులేసురెడ్డి భార్య కృష్ణవేణికి భూపంపిణీ చేయనున్నారన్నారు. ఇలా పులివెందుల మినహా అన్ని మండలాల్లో భూ పంపిణీలో అవకతవకలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ అక్రమాలపై అధికార యంత్రాంగం స్పందించని పక్షంలో తాము రాష్ట్ర అత్యున్నత న్యాయం స్థానాన్ని ఆశ్రయిస్తామని రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు. సమావేశంలో టీడీపీ నాయకులు బొజ్జా మైసూరారెడ్డి, నారేపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుజనలంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా కమిటీ సమావేశం స్థానిక పార్టీ ఆఫీస్ ఆవరణంలో జిల్లా అధ్యక్షులు డిఎస్ జయరాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప దానం హాజరై వారు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు బక్క పరంజ్యోతి ఆదేశాల మేరకు ఈనెల 24వ తారీకు మైదుకూరు మరియు ప్రొద్దుటూరు అసెంబ్లీ కార్యకర్తలకు కేడర్ క్యాంపు నిర్వహించడం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు వారి ఆదేశాలను కడప జిల్లా కమిటీ తప్పకుండా పాటిస్తూ ఈనెల 24వ తారీఖు ఉదయం 10 గంటలకు మైదుకూరు అసెంబ్లీ కార్యకర్తలకు కేడర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు పొద్దుటూరు అసెంబ్లీ కార్యకర్తలకు క్యాడర్ క్యాంపు నిర్వహించాలని జిల్లా కమిటీలో చర్చించడం జరిగింది. కనుక మైదుకూరు మరియు ప్రొద్దుటూరులో ఉన్నటువంటి బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అందరూ తప్పక హాజరు కాగలరని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబయ్య, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి రాజగోపాల్, జిల్లా నాయకులు బాబు, బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షులు గౌస్ పీర్, ప్రొద్దుటూరు అధ్యక్షులు వెంకటనారాయణ, కడప అసెంబ్లీ నాయకులు రవి తదితర ముఖ్యమైన నాయకులు హాజరయ్యారు.

టవర్‌వీధి బురదమయం

పాఠశాల విద్యార్థులకు అసౌకర్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని ముద్దనూరు రోడ్డు టవర్ వీధికి వెళ్లే కదిరివారిపల్లె రస్తా రోడ్డు తేలికపాటి వర్షానికే బురదమయంగా మారి పాదాచారులు, ద్విచక్రవాహన దారులకు తీవ్ర అసౌకర్యం నెలకొంది. ముఖ్యంగా ఇక్కడి మెయిన్ పాఠశాల విద్యార్థులు బురదనీటిలోనే నడవాల్సి వస్తోంది. ఎన్నో ఏళ్లుగా సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతవాసులు డిమాండ్ చేస్తున్నప్పటికీ పాలక వర్గాలు ఖాతరు చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని పలువురు గుర్తుచేస్తున్నారు. అధికారులు సైతం సమస్యను పరిష్కరించక పోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రాధాన్యతా క్రమంలో నైనా కదిరివారిపల్లె రస్తాలో (టవర్‌వీధి) సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఏ కారణం చేతనో ఇక్కడ సిమెంటు రోడ్డు ఏర్పాటు కాలేదు. ఫలితంగా ఈ రస్తాలో వెళ్లే వారికి ముఖ్యంగా వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతు న్నాయి. ఇప్పటికైనా పురపాలిక యంత్రాంగం, పాలకులు సిమెంటు రోడ్డు ఏర్పాటు దిశగా చర్యలకు ఉపక్రమించాలని అక్కడి వారు కోరుతున్నారు.

ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కోసం పత్రాల సేకరణ

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురైన మొదటి విడత 14గ్రామాలైన గండ్లూరు, ఓబన్నపేట, సీతాపురం, చౌటిపల్లె, రేపల్లె, ముచ్చుమర్రి, బొమ్మేపల్లి, గంగాపురం, పక్కరపేట, ధొరువు, బుక్కపట్నం, దత్తాపురం, కొర్రపాడు, నెదరపేట తదిరత గ్రామాల ప్రజలకు 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒన్‌టైం సెటిల్‌మెంట్ కింద రూ.6.75లక్షలు, ఆర్‌అండ్‌ఆర్ కాలనీలలో ఇళ్లు నిర్మించుకున్నవారికి రూ.3.75లక్షల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని అందచేశారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న వైఎస్‌ఆర్‌సీపీ పార్టీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అదనంగా ప్రతి నిర్వాసితునికి రూ.3.25లక్షల ప్యాకేజీ ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అదనపు ప్యాకేజీ కోసం ఆయా గ్రామాల్లో స్థానికత నిర్ధారించే రేషన్‌కార్డు, ఓటర్‌కార్డులు 2004వ సంవత్సరం నుండి 2007 మధ్యకాలం మరియు వయసు నిర్ధారణ కోసం స్కూల్ సర్టిఫికెట్ల్ ఆయా గ్రామ సచివాలయాల నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ నందు అందచేయాలని తహసీల్దార్ శోభన్‌బాబు పేర్కొన్నారు. ఇచ్చే పత్రాల పైన ఎస్‌ఈఎస్ నెంబరుతో పాటు ఫోన్ నెంబర్ వేసి కౌంటర్‌ల నందు గ్రామ రెవెన్యూ అధికారి మరియు రెవెన్యూ సహాయకులు అందుబాటులో ఉండి పత్రాలు సేకరిస్తారని రెండు వారాల సమయంలోపు పత్రాలు సేకరిస్తారని రెండు వారాల సమయంలోపు అందరు అందచయాలని తెలిపారు. మొత్తం 14గ్రామాలకు గాను 9096 పిడిఫ్‌లు ఉన్నట్లు తెలిపారు.

ఏపీ ఎస్‌టిఎఫ్ సిద్ధవటం మండల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎస్టిఎఫ్ కార్యాల యంలో సిద్ధవటం మండలం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ టి ఎఫ్ మండల అధ్యక్షునిగా ఆలమూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీరాములును ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఆవుల రామచంద్ర వ్యవహరిం చారు. అధ్యక్షునిగా ఎన్నికైన ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాటం పోరాడుతామని, ఉపాధ్యాయు లకు మెరుగైన పిఆర్సి ని ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ను ప్రతిపాదించిన ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయులతో మరొకసారి చర్చించి ఓపిఎస్ అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంకు అధ్యక్షత వహించిన జిల్లా నాయకురాలు సుమలత మాట్లాడుతూ కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగులను సుమారు పదివేల మందిని రెగ్యులర్ చేస్తామన్న ప్రభుత్వం మిగతా వారికి కూడా రెగ్యులర్ చేస్తూ అందరి జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ నాయకులు చంద్రశేఖర్, ప్రదీప్ రెడ్డి శంకర్, సలాం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రంగసముద్రం పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీ రెండవ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మరింత మేలు చేసేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు పరిష్కారం జరిగేలా జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని రంగసముద్రం పంచాయతీలో 245 అప్లికేషన్లు వచ్చాయని వాటన్నిటిని స్క్రూటీ చేసి లబ్ధిదారులందరికీ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కొంతమంది లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధులు పత్రంలు అందజేశారు. ఎంపీడీవో చంద్రమౌళి స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఎంపీటీసీ కల్వకూరి రమణ యువజన విభాగం అధ్యక్షులు గిరి ప్రణీత్ రెడ్డి, పోరుమామిళ్ల మండల డిటి, ఓపిఆర్‌డి, విలేజ్ సెక్రెటరీ లు రాజీవ్, రాజ్యలక్ష్మి వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

7 నుండి విద్యారంగ సమస్యలపై సదస్సులు: ఏఐఎస్‌ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) మంగళవారం కడప జిల్లా కార్యాల యం నందు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై సదస్సులు నిర్వహిస్తుందని వాటి జయప్రదం సంబందించి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ విచ్ఛిన్నానికి గురవుతున్నదని, పేద, బడుగు, బలహీన వర్గాలకు అందని ద్రాక్ష వలె మారుతున్నదని అన్నారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వం విద్యారం గంలో కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం దేశ జీడీపీలో 6 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్న కేవలం 2.9 శాతం మాత్ర మే కేటాయించడం దుర్మార్గకరమని పైగా ఐదు మెడికల్ కళాశాలలో ఏకలవ్య పాఠశాలలు, ప్రత్యేక డిజిటల్ లైబ్రరీలు, 10+2+3 బదులుగా 5+3+3+4 గా పెట్టి నూతన జాతీయ విద్యా విధానం తీసుకొని రావడం అందులో స్వేచ్ఛ సమానత్వం లాంటి అంశాలకు తావు లేకుండా చేసి దేశ చరిత్రను వక్రీకరణ చేస్తున్న బిజెపి విధానాలను ఎండగట్టాలన్నారు. దీనికి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం 117, 77, 84, 85 తీసుకొని వచ్చి విద్యా వ్యవస్థను నిలువునా నాశనం చేస్తూ యువతను ఉపాధ్యాయులను, విద్యార్థులను జీవితాలను చీకటి రోజుల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. విద్యార్థులను చైతన్యం చేస్తూ జిల్లా వ్యాప్తంగా సదస్సులు నిర్వహించి సమస్యల పోరాటాల కు సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు కె.శివ శంకర్, అరుణ్, నగరఉపాధ్యక్షులు తేజ, లీలాధర్ పాల్గొన్నారు.

తెలంగాణ తరహాలో సాగు సాయం అందించాలి: ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-పులివెందుల: తెలం గాణ రాష్ట్ర తరహాలో ప్రతి రైతుకు రూ.10 వేల చొప్పున సాగు సాయం అందిం చాలని ఏపీ రైతు సంఘం పులివెందుల ఏరియా కార్యదర్శి మిద్దె మురళీ పేర్కొన్నారు. ఆ మేరకు ఆయన స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయాధికారి స్వాతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి రైతుపై రూ.2.45లక్షల రుణ భారం ఉందన్నారు. వీరిలో ఎక్కువగా పేద రైతులు కౌలు రైతులు ఉన్నారన్నారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు ఆశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు కూడా చాలా మంది రైతులు తీవ్రగా నష్టపోయా రన్నారు. స్వామినాథన్ కమిసన్ అమలు చేయాల్సిన ప్రభుత్వాలు మిన్నకుండ పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. సాగు రైతును అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అదే విధంగా కౌలు రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని కోరారు. తెలంగాణ తరహాలో రూ.10వేల చొప్పున సాగు సాయం అందిస్తే ప్రతి రైతుకు ఊరట కల్గుతుందని మురళీ వెల్లడించారు. వినతిపత్రం అందజేసిన వారిలో వెంకటరాములు, ఈశ్వరయ్య, రవిశంకర్, రామాంజనేయులు, బాల నరసింహులు ఉన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వ హించనున్న నిరుద్యోగుల ధర్నా కార్యక్రమానికి సంబందించిన గోడపత్రాలను మంగళవారం ఇక్కడి ఐటీఐలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రాగానే 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరకపోవడం బాధాకర మన్నారు. ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని వారు దుయ్యపట్టారు. 6వ తేదీ కడప కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగాసురేష్‌తో పాటు మస్తాన్, మొయినుద్దీన్, శంకర్, విఘ్నేశ్వర, స్నేహ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి జనసేన ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సిద్దవటం : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ మలినేని పట్నం గ్రామంలో నివాసమున్న ఓబిలి సలీం అనే వ్యక్తికి గత మూడు సంవత్సరాల క్రిందట ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయినది. అతని వెన్నెముక పూర్తిగా దెబ్బ తినడంతో వారి స్వగృహంలో మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు అతి కారి దినేష్ జనసేన పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా నిలబడ్డాడు. మీడియాతో రాజంపేట జనసేన పార్టీ యువ నాయకులు అతి కారి దినేష్ మాట్లాడుతూ మా రాష్ట్ర నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతలతో సేవా కార్యక్రమంలో భాగంగా యాక్సిడెంట్లో పూర్తిగా ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్న ఓబిలి సలీం అనే బాధితునికి జనసేన పార్టీ తరపున కువైట్ ఎన్నారై వారి సహకారంతో మరియు మా సొంత నిధులతోవారి కుటుంబానికి వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం చేశామని ఇలాంటి సేవా కార్యక్రమాలకు జనసేన పార్టీ తరపున మేమందరం ముందు ఉంటామని మా పార్టీ అధికారం వస్తే ప్రభుత్వం తరఫున ఆర్థికంగా ముందు ఉంటామని రాజంపేట జనసేన పార్టీ యువ నాయకులు అతికారి దినేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, ఎం. నాగరాజు, గుగ్గిళ్ళ నాగార్జున, ఎద్దుల శ్రీనివాసులు, అక్కిశెట్టి నాగరాజు, షేక్ బాబీ, పాల్గొన్నారు.

ఇంటి స్థలం కబ్జాను అడ్డుకొని మాకు న్యాయం చేయాలి

వృద్ధ దంపతులు కలెక్టర్ వేడుకోలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఖాజీపేట మండలం కొత్త పేట గ్రామం సంజీవ్ నగర్‌లో ఉండే తమ గుడిసెను కొందరు వ్యక్తులు ఆక్రమించు కున్నారని, తమకు న్యాయం చేయాలని వృద్ధ దంపతులు అయిన మేము మాల కులంకు చెందిన నాగ దాసరి కమలమ్మ, పెంచలయ్య కలెక్టర్ ను వేడుకున్నారు. హైవే ప్రక్కన ఉన్న వంక పొరం పోగు స్థలంలో తాము గత 50 సంవత్సరాల నుండి గుడిసె వేసుకుని జీవనం సాగిస్తున్నామని వారు పేర్కొన్నారు. అయితే కల్లూరి సుబ్బారెడ్డి, వినోద్, విజయమ్మ అనే ముగ్గురు వ్యక్తులు దురుద్దేశంతో తమ గుడిసెను జెసిబితో తోసివేసి, ఇల్లు కట్టుకుంటు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కాజీపేట ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా స్థలంలో సుబ్బిరెడ్డి, వినోద్, విజయమ్మ, ఈశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి దౌర్జన్యంతో ఇల్లు కడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు కట్టవద్దని తాము ఎంత బ్రతిమాలిన తమకు ఎమ్మార్వో పట్టా ఇచ్చారంటూ దౌర్జన్యం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు కొందరు బడా నాయకులకు వత్తాసు పలుకుతూ వంక పరంబోకు స్థలాన్ని ఆక్రమించుకుంటున్న, విఆర్‌ఓ, ఆర్‌ఐ, ఎంఆర్‌ఓ ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. తమకు ఉన్న గుడిసెను జెసిబితో తోసి వేయడంతో నిలువునీడ లేక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. కాజీపేట ఎమ్మార్వో పైన మరియు తమ ఇంటిని కూలదోసి కబ్జా చేస్తున్న సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వినోదులపై తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు చేశారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారతదేశ స్వాతం త్ర్య పోరాటంలో అల్లూరి పోరాట పటిమను వక్తలు విద్యార్థులకు విశదీకరిం చారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ ఎమ్ఎస్ బేగ్, స్టూడెంట్ అక్టివిటీ అధికారి డాక్టర్ కే రాజేష్, అధ్యాపకులు ఏడుకొండలు, డాక్టర్ జయమ్మ, నజ్మా, వివేదిత, సాయి శ్రీనివాస్, రామిరెడ్డి పావనదీప్తిత, రాజశేఖర్, శివరామిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సం గ్రామం చరిత్రలో తెలుగు జాతి, తెలుగు వారి శౌర్యపరాక్రమాలు ప్రపం చానికి చాటి చెప్పిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. విశా ఖ మన్యం ప్రాంతంలో నాడు ఆంగ్లేయులు సాగిస్తున్న ఆర్థిక, సామాజిక శ్రమ దోపిడీకి రామరాజు ఎదురొడ్డి నిలిచార న్నారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, శివ, శివారెడ్డి ఉత్తన్న, రాఘవయ్య, అమర్ నాథరెడ్డి, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్ పాల్గొన్నారు.

కష్టపడే పని చేసేవారికి బిజెపిలో ఎప్పటికీ గుర్తింపు

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా రాయచోటి కష్టపడే పని చేసేవారికి బిజెపిలో ఎప్పటికీ గుర్తింపు ఉందని బిజెపి నాయకులు డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మహిళా అధ్యక్షురాలుగా పురందేశ్వరిని నియమించడం శుభపరిణామం అని తెలిపారు.. బిజెపి పార్టీ మహిళలకు ఎంతో ప్రాధాన్యస్తోందని తెలియజేశారు.

జగనన్నా సురక్షతో ప్రజా సమస్యలు పరిష్కారం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ముడమాల పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కుల సర్టిఫికెట్లు ఉచితంగా అందచేయడం జరుగుతందని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా మండల స్థాయి అధికారు లతో సచివాలయం సిబ్బంది, వాలంటీర్ల ద్వారా సమస్యలు పరిష్క రించే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొ న్నారు. అందులో భాగంగానే ముడమాల పంచాయతీలో జగన న్నా సురక్షతో సర్టిఫికెట్లను 150మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ జాన్సన్, ఈఓపీఆర్డి జాన్‌కెనడి, హౌసింగ్ ఏఈ నాగజ్యోతి, ఉపాధి ఏపీఓ వసంతకుమార్, వైకాపా మండల అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, సోమిరెడ్డిపల్లె సహకారపరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు శీలం రామగురివిరెడ్డి, మన్యం శంకర్‌రెడ్డి, నాగిరెడ్డి, రాజానాయుడు, నరసింహులు, పాలరామి రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల లోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి ఎల్. ప్రసాద్ రెడ్డి మైదుకూరు పట్టణం లోని జి.ఎం.ఏ. ప్రైమరీ పాఠశాల మరియు కరుణగిరిలోని ఆర్సీఎం ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు 250 మందికి ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు కొంత చేయూతనివ్వాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు లు విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మంటపంపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని మంటపం పల్లి గ్రామ సచివాల యంలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మొత్తం ఇళ్ల సంఖ్య 1315, సర్వే పూర్తయిన ఇళ్ళ సంఖ్య 1099, మిగిలి ఉన్న ఇళ్ళ సంఖ్య 216, ఇన్కమ్ సర్టిఫికెట్లు 288, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు 288, స్ప్లిట్టింగ్ రేషన్ కార్డ్స్ 2, రేషన్ కార్డు అడిషన్ 20, కొత్త రేషన్ కార్డు 1, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ 88, సర్టిఫికెట్లను రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఒంటిమిట్ట మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి, గడ్డం నాగేష్ రెడ్డి, ఎంపీటీసీ భాషా, గంగపేరూరు ఎంపీపీ పిడుగు సుబ్బారెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ఎం.నారాయణ రెడ్డి, నర్వకట్టపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు శివరాం రెడ్డి, నడింపల్లి సర్పంచ్ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-నందలూరు: జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన నంద లూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం నందు జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజైన మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సౌమ్య నాథ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి స్వామి వారికి ముత్యాలు, తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమ ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నందలూరు స్వామినాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా టి టి డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో తాను పుట్టి ఈ ప్రాంత ప్రజలుగా తాను పుణ్యం చేసుకున్నట్టు భావిస్తు న్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి మేడా విజయ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు గడికోట ఉషా సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట మండలాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, సౌమ్య నాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ సౌమ్యత్రి, పాలగిరి మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీనరసయ్య, సినిమా డైరెక్టర్ వేణు, నాని, నాగసుబ్బయ్య, కాకి చంద్ర, రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక నవజాత శిశు విభాగం ఏర్పాటుకు కసరత్తు

రూ.34 లక్షలతో ప్రతిపాదనలు - 20 అదనపు బెడ్స్ ఏర్పాటు- ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి

విశాలాంధ్ర -కడప : జిల్లా కేంద్రంలోని కడప నగర శివారులోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ప్రత్యేక నవజాత శిశు విభాగం ఏర్పాటుకు కసరత్తు ఊపందుకుంది. జిజిహెచ్ అధికార యంత్రాంగం ఆగస్టు నెలాఖరు నాటికి ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటుంది. జిల్లా సర్వజన ఆస్పత్రి వెనుక భాగంలోని అదనపు భవనాలను ఎంపిక చేసింది. వైద్య అవసరాలు, పరికరాలకు అవసరమైన వసతుల కల్పనకు సంబంధించి రూ 34 లక్షలతో కూడిన ప్రతిపాదనలు అందజేసింది. జిజిహెచ్‌లో గర్భిణీలకు నవజాత శిశువుల రక్షణకు మెరుగైన చికిత్స అందిస్తున్న నేపథ్యంలో నిరుపేదలు, పేదలు, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి ప్రజానికం జిజిహెచ్‌ను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. జిజిహెచ్‌లో కాన్పుల విభాగం మొదలుకొని నవజాత శిశు విభాగానికి రోజురోజుకు వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. కాన్పుల విభాగంలో బిడ్డకు ఇద్దరు ముగ్గురు చొప్పున వైద్య చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కాన్పుల విభాగంలో వైద్య సదుపాయం బాగా ఉందని రాయలసీమ ప్రజలకు తెలిసిందే. దీనికి అదనపు విభాగమైన నవజాత శిశు విభాగంలో 20 బెడ్స్ నిండిపోతుంది. మరో 20 అదనపు బెడ్స్ అనుమతి లభించింది. మొత్తం 40 బెడ్స్ అందుబాటులోకి రానున్నాయి. ప్రత్యేక నవజాత శిశువు విభాగంలో కీలకమైన వైద్య పరికరాల ఏర్పాటుపై దృష్టి సాధించింది. ఇందులో ప్రధానంగా ఫోటోథెరపి వార్మర్ ఇంక్యుబేటర్, సి-క్యాప్ యూనిట్, సెంట్రల్ ఆక్సిజన్ పరికరాలు, యాంటిజెంటల్ వంటి పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. వీటికి రూ.34 లక్షలు వెచ్చించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుంది. ఏదేమైనా జిజిహెచ్ రిమ్స్‌లో ప్రత్యేక "ఎసెన్సియూ" ఏర్పాటుకు అనుమతి లభించిన నేపథ్యంలో నెలలు నిండక ముందే పుట్టిన నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

అల్లూరి సీతారామరాజుకు ఎస్పీ ఘన నివాళి

విశాలాంధ్ర-కడప : స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా ఎస్.పి అన్బురాజన్ ఘన నివాళి అర్పించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు చిత్ర పటానికి జిల్లా ఎస్.పి అన్బురాజన్ పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందని, పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడని జిల్లా ఎస్.పి కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు ది ప్రత్యేక అధ్యాయమని, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహనీయుడని జిల్లా ఎస్.పి అన్బురాజన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) తుషార్ డూడి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐలు, పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ తరం యువతకు ఆదర్శనీయం అల్లూరి : కలెక్టర్



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్వాతంత్ర్య సమరయోధులు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా మంగళవారం కలెక్టర్ స్పందన హాలులో శ్రీ అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లు ముఖ్య అతిథులతో హాజరయ్యారు. ఈ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ నేటి సమాజానికి.. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శణీయం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను మరువరాదని, ఆయన ధైర్య సాహసాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామ రాజు ఒక మహోజ్వల శక్తి అని.. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొట్టి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖాధికారి మల్లికార్జున, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ

విశాలాంధ్ర - వల్లూరు : కమలాపురంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ఏర్పాటుచేసిన స్కిల్ హబ్ లో నూతనంగా స్కిల్ డెవలప్మెంట్ అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ బి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పోస్ట్ చేసిన నిరుద్యోగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సాంబశివను మొబైల్ నెంబర్ 9966452542,సౌజన్య మొబైల్ నెంబర్ 8919860680 సంప్రదించవలసిందిగా కోరారు. నిరుద్యోగ యువత ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

మృతుడికి ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి మహాత్మానగర్‌లో నివాసం ఉంటున్న అధికార వైసీపీ సీనియర్ నేత ఒంటెద్దు రామలింగారెడ్డి తండ్రి నాగిరెడ్డి(85) సోమవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి మంగళవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రామలింగారెడ్డిని ఓదార్చారు. గత కొంత కాలంగా వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నాగిరెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా నాగిరెడ్డి మృతదేహాన్ని స్వగ్రామమైన అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం కోమటకుంట్ల గ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు పూర్తి చేశారు. మృతదేహాన్ని పలువురు రాజకీయ, వ్యాపార, పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు.

జగనన్న సురక్ష ద్వారా అందరికీ న్యాయం

విశాలాంధ్ర-పులివెందుల: జగనన్న సురక్ష అను ప్రయోజిత కార్యక్రమం ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అర్హత కలిగి పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 11రకాల ఉచిత సేవలందించేందుకు ముఖ్యమంత్రి జగన్ సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. నెలరోజుల పాటు కార్యక్రమం ఉంటుందన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు పొందని వారిని గుర్తించి వారికి కూడా సంక్షేమ పథకాలు అందజేయడం కార్యక్రమం ఉద్దేశమన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాలశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు పార్నపల్లె కిశోర్, సురక్ష నోడల్ అధికారి గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు విందు భోజనం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం నగరిగుట్ట ప్రాంతంలోని ఆశ్రమంలో మంగళవారం నిరాశ్రయులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. సీఐ రాజు మామ మూర్తి జన్మదినం పురస్కరించుకుని ఆయనతో పాటు భార్య భువనల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా వసతిగృహంలో ఫ్యాన్లు లేక దోమలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని భువన, రాజు దంపతుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన వారు కొత్త ఫ్యానులు సమకూరుస్తామని హామీనిచ్చారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తెస్తే తప్ప కుండా పరిష్కరిస్తామని వారు భరోసా ఇచ్చారు. సీఐ కుటుంబ సభ్యులను నిరాశ్రయులు అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ పేరం సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలను సబ్సిడీలో అందచేయాలి

విశాలాంధ్ర-కొండాపురం: టమోట, పచ్చి మిరపకాయలు ధరలతో పాటు అన్ని రకాల కూరగాయలు ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున ప్రభుత్వం ఒక రైతు బజార్ ఏర్పాటుచేసి సబ్సిడీలో కూరగాయాలు అందచేయాలని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు డిమాండ్‌చేశారు. మండలంలో గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల భూములు కోల్పోయి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఇలా కూరగాయాలు ధరలు అమాంతం పెరగడంతో పేద ప్రజలు కడుపునిండా అన్నం కూడ తినే పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, రమేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి న్యాయవాదుల నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : న్యాయ వాదుల పరిరక్షణ చట్టం తీసుకురావాలని, వృత్తి సంబంధి త సమస్యలను పరిష్క రించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లా అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. ఐఏఎల్ దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం జిల్లా కోర్టు బయట న్యాయవాదులు నిరసన చేపట్టారు. న్యాయవాదుల డిమాండ్లను నెరవేర్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ న్యాయవాద వృత్తి సంబంధిత కేసుల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేం దుకు, రక్షణకు 2021 ముసాయిదా బిల్లును చట్టంగా చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 200 కోట్లు బార్ కౌన్సిల్‌కి వెల్ఫేర్ ఫండ్ కింద ఇవ్వాలని కోరారు. 100 కోట్లు కేటాయించి కేవలం 25 కోట్లు మాత్రమే ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. యువ న్యాయవాదులకు లా నేస్తం ప్రతి నెల అందజేయాలన్నారు. ఐఏఎల్ కడప నగర అధ్యక్షులు రామ కొండయ్య అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, సీనియర్ న్యాయవాదులు సంపత్ కుమార్, భరణి కుమార్ నాయుడు, ప్రమోద్ కుమార్ రెడ్డి, జింకా సుబ్బరాయుడు, బొగ్గుల గుర్రప్ప, వెంకట శివ, ఉమాదేవి, చంద్రావతి, అహ్మద్, గురు రాజా, మదనమోహన్ రెడ్డి, జయరాం, మైసూరా రెడ్డి, చిన్నయ్య, బాలనరసింహులు, ప్రేమ్ కుమార్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

హనుమనగుత్తిలో 'సురక్ష'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని హనుమన గుత్తి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. స్థానిక సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మీ, మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ రంతుల్ల య్య, గ్రామ సర్పంచ్ సుబ్బమ్మ, ఉపసర్పంచ్ వేమారెడ్డితో పాటు ఎంపీటీసీ సభ్యురాలు సుజనాదేవి, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆయా ధృవపత్రాలు అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

నేటి నుంచి కిలో రూ.50లు చొప్పున పంపిణీ: చైర్మన్



విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణానికి రెండు టన్నుల టమోటాల ను దిగుమతి చేసుకున్నట్లు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం టమోటా కొరత కారణంగా ప్రస్తుతం అవి కిలో రూ.140ల నుంచి రూ.150ల వరకు క్రయ విక్రయాలు సాగుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు టన్నుల టమోటాలు పులివెందులకు తెప్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వీటిని కిలో రూ.50ల చొప్పున ప్రజలకు విక్రయిస్తామ న్నారు. సాధారణంగా ఈ దపా విపరీతమైన ఎండలు, అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఆశించిన స్థాయిలో రైతులు టమోటా సాగు చేపట్టలేకపోయారన్నారు. ఈ కారణంగానే టమోటా కొరత ఏర్పడిందన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం టమోటాల విక్రయాలకు శ్రీకారం చుట్టిందన్నారు. కొన్నాళ్ల పాటు సాగితే పులివెందుల ప్రాంతంలో కూడా టమోటా సాగు చేస్తారని, ఆ తర్వాత అవి అందరికీ అందుబాటులోకి వస్తాయని చిన్నప్ప ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ టమోటా పంపిణీ ప్రక్రియ ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిషేక్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి చేతులమీదుగా చేపడతామని చిన్నప్ప పేర్కొన్నారు. ఆధార్‌కార్డుకు కిలో టమోటాలు చొప్పున పంపిణీ చేస్తామని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చిన్నప్ప కోరారు.

6న ఉద్యోగాల కోసం నిరుద్యోగుల ధర్నా: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తి చేయాలని ఈనెల 6వ తేదిన నిరుద్యోగుల ధర్నా చేపడుతున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్, నాయ కులు యస్.కె మైనుద్దీన్‌లు తెలిపారు. మంగళవారం సృజన్ కోచింగ్ సెంటర్‌లో ధర్నాకు సంబంధించిన గోడపత్రాలను అవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2లక్షల 30వేల ఉద్యోగాలు భర్తి చేస్తామని, అందుకోసం ప్రతి సంవత్సరం జనవరిలో ఉద్యోగ ప్రకటనల కాలపట్టిక(జాబ్ క్యాలెండర్) ప్రకటిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో తెలపాలన్నారు. అధికారంలోకి వచ్చాక గ్రామ, వార్డు, సచివాలయ ఉద్యోగాలు, కరోనా కాలంలో వైద్యశాఖలో కొన్ని, అరకొర ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో, కొన్ని అధికార పార్టీ నాయకులకు అమ్ముకున్నారన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా 4594మాత్రమే భర్తి చేసిందని, కానీ ఖాళీగా ఉన్న ఏపీపీఎస్సీ గ్రూప్-1,2,4తో పాటు ఎగ్జిక్యూటివ్, నాన్‌ఎగ్జిక్యూటివ్, ఇంజనీరింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ కళాశాల అధ్యాపకులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు వంటి ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తి చేయలేదన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలని జూలై 6న నిరుద్యోగులు కడప కలెక్టరేట్ వద్ద చేసే ధర్నాకు నిరుద్యోగులంతా తరలిరావాలని వారు తెలిపారు.

మానసిక వైద్యశాలకు 116 పోస్టులు మంజూరు

విశాలాంధ్ర-కడప : కడప నగర శివార్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో (రిమ్స్) నిర్మాణాలు పూర్తి అయిన మానసిక వైద్యశాలకు 116 పోస్టులు మంజూరు చేస్తూ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి కృష్ణబాబు ఈ నెల 3వ తేదీన జీ.ఓ ఎం.ఎస్ నెంబరు 86 ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మానసిక వైద్యశాలకు 116 పోస్టులు మంజూరు చేస్తూ మంత్రివర్గం ఆమోదించిన విషయం విధితమే. మంత్రివర్గం ఆమోదం మేరకు 116 పోస్టులు భర్తీకి ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి కృష్ణబాబు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కడపలో మెంటల్ ఆసుపత్రి ప్రారంభం కానుండడంతో ఇది రాష్ట్రంలో రెండవ ఆసుపత్రిగా ప్రాధాన్యత సంతరించు కోనుంది. రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ఒంగోలు జిల్లా ప్రజలకు ఈ ఆసుపత్రి సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం వుంది.× ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దాదాపుగా రూ.45 కోట్ల తో నిర్మాణం పూర్తి చేసుకున్న మానసిక వైద్యశాల 100 పడకలతో ప్రారంభం కాబోతోంది. భవిష్యత్ లో కడప ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ఆసుపత్రిగా విస్తరించేందుకు కూడ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

రాచమల్లు సత్యాన్వేషణ దీక్ష చేయండి

ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ప్రవీణ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సత్యన్వేష ణ దీక్ష చేయాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గాయత్రి టవర్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో హత్యలు జరిగే పరిస్థితి ఉందని, ఆధారాలు ఉన్నాయి కాబట్టే చెప్పానన్నారు. ప్రవీణ్ విమర్శలకు తాను స్పందించనని చెప్పిన ఎమ్మెల్యే, పొద్దుటూరులో హత్యలు జరుగు తాయని చెప్పితే ఎమ్మెల్యే స్పందించడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఎక్కడ ఇసుక దోపిడీ బట్టబయలు అవుతుం దని, సీసీ కెమెరాలు పనిచేయకుండా చేసి భూ దందాలు, ఇసుక దోపిడీ చేస్తున్న రాజమల్లు సత్యాన్వేషణ దీక్ష చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నందం సుబ్బయ్య హత్య కేసులో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులు రాచమల్లు అండదండలతో రెచ్చి పోతున్నారని చెప్పారు. వైకాపా నాయకుల భూ దందాలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పట్టించుకున్న వారే లేరని పోలీసుల తీరును ఎత్తిచూపారు. ప్రజలను కాపాడేందుకు ప్రొద్దుటూరులో సీసీ కెమెరాలు పనిచేసేలా చేయాలని, ఇసుక దోపిడీని అరికట్టేందుకు నది వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నందం సుబ్బయ్య హత్య కేసు అడ్డం పెట్టుకొని ముద్దాయిలతో దందాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. సి.బి.ఐ విచారణ ఎమ్మెల్యే లేఖ ఇస్తే జరగదని, సుప్రీం కోర్ట్, హైకోర్టు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వం కోరితే విచారణ జరుగుతుందని తెలిసే రాచమల్లు ప్రజలను మభ్య పెట్టడానికి సిబిఐకి లేఖ రాశారని అన్నారు. రాచమల్లుకు దమ్ము, ధైర్యం ఉంటే నందం సుబ్బయ్య హత్య కేసు, సిబిఐ విచారణ కోరుతూ ఎమ్మెల్యే అఫిడవిట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ముగ్గురు సారా విక్రేతల అరెస్టు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ శివారు ప్రాంతం కదిరి వెళ్లే మార్గంలో గంగమ్మగుడి వద్ద ముగ్గురు నాటుసారా విక్రేతలను మంగళవారం అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా తలుపుల మండలం ఏకిలపల్లి గ్రామం నుంచి పులివెందుల పట్టణానికి సారా అక్రమ రవాణా చేస్తుండగా సదరు విక్రేతలనను పట్టుకున్నామన్నారు. ఏకిలపల్లికి చెందిన మంకా పుల్లయ్య 40లీటర్ల సారాను పులివెందుల పట్టణానికి చెందిన కావేటి శ్రీరాములు, కావేటి వెంకటమ్మకు విక్రయించేందుకు ప్రయత్నించాడన్నారు. గత కొంత కాలంగా పుల్లయ్య ఏకిలపల్లిలో సారా తయారు చేసుకుని వారికి విక్రయిస్తున్నారన్నారు. సారా విక్రేతలు పుల్లయ్య, శ్రీరాములు, వెంకటమ్మలను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా మేజిస్ట్రేట్ వారికి 14రోజుల రిమాండ్ విధించారన్నారు. అలాగే స్వాధీనం చేసుకున్న 40లీటర్ల సారాను సీజ్ చేశామన్నారు. ఈ దాడులలో సెబ్ ఎస్ఐ కల్యాణ్, పులివెందుల పోలీస్‌స్టేషన్ ఎస్ఐ హుసేన్, సిబ్బంది ఈశ్వరయ్య, రాజశేఖర్, గీత, బాలగంగాధర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మంచి నీళ్ల పైప్‌లైన్‌కు మరమ్మతులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో కలవర్ట్ రిపేర్ చేస్తుండగా తంబాబాయి వీధి కొలుములు దగ్గర మంచి నీళ్ల మెయిన్ పైప్ లైన్ డామేజ్ కావడం జరిగింది. పంచాయతీకి ఎటువంటి ఇంటిమేట్ చేయకుండా కల్వర్టు పనులు చేయిస్తూ అడ్డుగా వున్నాయని మెయిన్ పైప్ లైన్ పగల గొట్టడం జరిగింది. ప్రజలు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈపైప్ లైన్ ద్వారా చాకలి వీధి, మంగలి వీధి తురకకోట, బలిజ కోట, మూలవీధి, పూలవీధి, తంబా బాయ్ వీధి ప్రాంతాలకు మంచి నీరు సరఫరా కావడం జరుగుతోంది. ప్రజలు సమస్యను పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే జోక్యం చేసుకుని ప్రజలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని అందించి ప్రజల ఇబ్బందులు తొలగించడం జరిగింది. అంతే కాకుండా తన స్వంత ఖర్చులతో మోటర్ రిపేర్ చేయించి మంచినీటిని సరఫరా చేయించి ప్రజల ఇబ్బందులు తొలగించడం జరిగింది. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-చెన్నూరు :జగనన్న సురక్ష పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఎంపీపీ చాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి వాలంటీర్, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళాలని, వారికి ప్రజలకు ఏమేమి అవసరం ఉన్నాయో వాటిని గుర్తించి అప్లై చేసి వారికి సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. గతం లో చేయని విధంగా మంచి పనులు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు ఎన్నడూ లేని విధంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా జులై 1 నుండి 31 వరకు ప్రతి ఇంటికి వెళ్లి ఏ సంక్షేమ పథకం వారికి అందలేదు వాటిని గుర్తించి అందివ్వడమే ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకుంటే వారికి అందేలా చర్యలు తీసుకోవాలని వాలంటీర్లకు సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఎర్రసాని మోహన్‌రెడ్డి, బయనపల్లి సర్పంచ్ తుంగా చంద్రా యాదవ్, నీలం వెంకట సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్షను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జమ్మలమడుగు : మధ్యాహ్నం మోరగుడి గ్రామ సచివాలయం 2లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఏదైతే ప్రజలకు హామీలు ఇచ్చారో అంతకుమించి ప్రజలకు అనేకమైన సంక్షేమ పథకాలతో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేసి లబ్ధి చేకూరుస్తున్నారు. జగనన్న సురక్ష ద్వారా పథకాలు అందుతున్నాయా లేదా తెలుసు కొని ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే పరిష్కారం చేసి అలాగే ఒక టోకెన్ నెంబర్ ఇచ్చి వాళ్ళ సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల సంస్థల నాయకులు, నేరుగా ప్రజల వద్దకే వెళ్లి జగనన్న అందిస్తున్న పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకొని అందించే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్సీపీ అభిమా నులు సచివాలయం అధికారులు వాలంటీర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు యనమల పులివెందుల రాక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణానికి బుధ వారం శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు యనమల రామ కృష్ణుడితో పాటు మాజీ మంత్రి నర్సిపట్నం ఇన్‌చార్జి అయ్యన్న పాత్రుడు విచ్చేస్తున్నట్లు పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లె సమీపంలో గల సాయికృప లేఔట్ నందు నిర్వహించనున్న టీడీపీ విస్తృతస్థాయి సమావేశానికి వారు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ప్రాధాన్యత గల సమావేశానికి కార్యకర్తలందరూ హాజరుకావాలని కోరారు.

నేత్రదానం, శరీర దానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గీతాశ్రమం వీధిలో నివాసం ఉంటున్న పూదూరు నరసింహారెడ్డి(75) అనారోగ్యం తో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళ వారం మృతిచెందారు. ఈయన చెన్నూరు చెక్కెర ఫ్యాక్టరీలో మాజీ ఉద్యోగి. కుటుంబసభ్యులు ఆయన నేత్రాలను దానం చేయడంతో శరీర దానం కూడ చేశారు. ఆయన దేహాన్ని కుటుంబసభ్యులు కడప రిమ్స్ మెడికల్ కళాశా లకు అందచేశారు. మృతి చెందిన నరసింహారెడ్డికి కూతురు, కుమారుడు ఉన్నారు. కుమార్తె ప్రముఖ విప్లవ రచయితల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.వరలక్ష్మి, కుమారుడు రామ్‌నాథ్ రెడ్డి హైదరాబాదులో ఉంటున్నారు. ఈయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు చేయకుండా ఆయన దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వడం స్ఫూర్తిదాయకమైనది అని పలువురు కొనిఆడారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మన్యం విప్లవ వీరుడికి ఘన నివాళి అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా కో-ఆపరేటివ్ కాలనీలోని కడప నియోజకవర్గం ఇంచార్జి వివిఎస్ అమీర్‌బాబు కార్యాలయంలో నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ మన్యం విప్లవ వీరుడు విప్లవ జ్యోతి అయినటువంటి అల్లూరి సీతారామరాజు నైన్త్ ఫామ్ చదివి గుర్రపు స్వారీలు విల్లు విద్యలో మంచి నైపుణ్యం కలిగిన వారు చిన్న వయసులోనే మన్యం ప్రజల హక్కుల కోసం దేశ స్వాతంత్రం కోసం రెండు సంవత్సరాలు బ్రిటీష్ వారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన గొప్ప విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహానీయుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన కొనియాడా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బ య్య , టిడిపి రాష్ట్ర సంస్కృతి కార్యదర్శి అబ్దుల్ రాయల్ కరిముల్లా టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి గగ్గుటూరు నజీర్ టిడిపి జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి డివిజన్ ఇంచార్జిలు బండి జయశేఖర్ 47 డివిజన్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

వివేకానందుడి ఘన నివాళి

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపం లో ఉన్న వివేకానంద సేవాశ్రమంలో మంగళవారం స్వామి వివేకానందుని వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు వివేకానంద విగ్రహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆశ్రమం నిర్వాహకులు ముత్తముల రామ తులసి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తి తో సేవ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఎవరూ లేని అనాథలకు తమ ఆశ్రమం అండగా ఉంటుందని తెలిపారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

ఆదిత్య కళాశాలలో డిజిటల్ విద్యపై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: వలసపల్లి వద్ద ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యా విభాగం డిజిటల్ విద్య టెక్నాలజీ ఎనీ బుల్డ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ స్మార్ట్ టీవీల ద్వారా బైజుస్ యొక్క ఇన్కంటెంట్ పైన వివిధ గవర్నమెంట్ పాఠశాలలనుండి వచ్చిన 250 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమము ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులచే ప్రస్తుత డిజిటల్ విద్యా విధానం గురించి శిక్షణ ఇవ్వబడినది ఈ డిజిటల్ విధానాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టినారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్ రామలింగారెడ్డి మాట్లాడుతూ డిజిటల్ విద్యా విధానం గురించి ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే నతీష్ బాబు మరియు డిఇఓ జి కృష్ణప్ప ఎరియు ఎంఈఓ కే ప్రభాకర్ రెడ్డి మరియు కళాశాల అధ్యాపకులు శివరాం రెడ్డి, మధు సాయి రెడ్డి, పాల్గొన్నారు

మిట్స్‌లో డిజిటల్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో నందు డిజిటల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ పై అన్నమయ్య జిల్లా లో పనిచేస్తున్న టీచర్లకు ట్రైనింగ్ ప్రోగ్రాం ను నిర్వహిచడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రము లోని టీచర్లకు డిజిటల్ ఎడ్యుకేషన్ పై అవగాహన కొరకై రాష్ట్రములోని కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైనింగ్ క్లాస్ లను నిర్వస్తుడడం లో భాగంగా మిట్స్ కళాశాల నందు ఈ - కంటెంట్ పై ట్రైనింగ్ క్లాస్ లను ఏర్పాటుచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మా కళాశాలను ఎంచుకొని, జిల్లా లోని టీచర్లకు ఈ ట్రైనింగ్ ను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, అంతే బాధ్యతగా ఈ ట్రేనింగ్ ను ఈ నెల 15 వ తేదీవరకు నిర్వహిస్తామని ఆయన అన్నారు. టీచర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమం లో ఎం ఈ ఓ లు ద్వారకానాథ్, శ్రీనివాసులు, ట్రైనెర్లు భాస్కర్, జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ స్టేడియం పనులు త్వరగా పూర్తిచేయండి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పరిధిలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియంను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం శివారు ప్రాంతమలో జరుగుతున్న క్రికెట్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. క్రికెట్ పిచ్ ఎక్కడ, మట్టి చదును పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు వాటి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అలాగే స్టేడియం చుట్టూ ఫెన్సింగ్ పనులు కూడా త్వరగా చేయాలని ఆదేశించారు. చేసే పనులన్నీ నాణ్యతతో మన్నికగా ఉండేలా చేపట్టాలన్నారు. సాధ్యమైనంత త్వరగా క్రికెట్ స్టేడియం పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ తో పాటు మునిసిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఆర్ అండ్ బి, రెవిన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర పోరాట గెరిల్లా యోధుడు అల్లూరి సీతారామరాజు:ఎస్పీ

విశాలాంధ్ర రాయచోటి : స్వాతంత్ర పోరాట గెరిల్లా యోధుడు, మన్యం వీరుడు మన అల్లూరి సీతారామరాజు అని అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు అన్నారు.మంగళవారం ఆయన అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని రాయచోటి పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమి కొట్టవచ్చునని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడు,గిరిజన సైన్యంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు నడిపిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు.భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అనేకమందిలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వీరుడు అల్లూరి సీతరామరాజు అని అన్నారు.నమ్మిన సిద్ధాంతాలతో పోరుబాటలో నడిచిన మార్గదర్శకులు పోరాటపటిమకు,దేశభక్తికి నిలువెత్తు రూపం,భారత దేశ స్వాతంత్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు గారు ఒక మహోజ్వల శక్తి అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు,అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్,జిల్లా పోలీస్ కార్యాలయ మినిస్టిరియల్ సిబ్బంది, ఎస్.బీ,ఏఆర్,ఎస్.ఈ.బీ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువీకరణ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మంగళవారం కోడూరు గ్రామసచివాలయం-1 పరిధిలో కోడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమంలో జగనన్న ప్రభుత్వం నవశకాన్ని స్థాపించిందన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి తలుపు తట్టి సర్వే చేసి అర్హులైన వారికి అందరికీ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం అన్నారు. సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి వేదిక మీద ఎమ్మెల్యేకి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా కోఆప్షన్ నెంబర్ వైఎస్ అన్వర్ భాష, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిడిఓ జాషువా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కామేశ్వరరావు, ఎమ్మెల్యే పిఎస్ ఎంసి కృష్ణయ్య,మండల ప్రవీణ్ కుమార్, పంచాయితీ సెక్రటరీ కె రామసుబ్బారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ముప్పాల సుధీర్ కుమార్ రాజు, శివాలయం చైర్మన్ పోకల సుబ్బరాయుడు, ఎంపిటిసి లు రౌఫ, ఆంజనేయులు, సుబ్రమణ్యం, తొండం రాజేంద్ర, భూంపల్లి నాగరాజు, మహమ్మద్ ఆజాద్, నరసరాంపేట వార్డు మెంబర్ సింగమాల వినోద్ కన్నా, దామర్ల సిద్ధయ్య, డివి రమణ,మారెళ్ల చందు, కరీముల్లా, నగిరిపాటి మణి,గల్లా శ్రీనివాసులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనాన్ని అందించండి

విశాలాంధ్ర-గాలివీడు:మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మండల విద్యాశాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు .ఆయన మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి శనివారం వరకు ఏ రోజు ఎలాంటి మెనూ అందించాలో ప్రభుత్వం తెలియజేసిందని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందజేయాలని పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దు అని ప్రధానోపాధ్యాయులకు, వంట ఏజెన్సీ వారికి తెలిపారు. అనంతరం భోజనం అమలు చేసే విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

మా వారసుల ఆస్తిని మాకు ఇప్పించండి

పోలీసుల నుంచి రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: కురబలకోట మండలం అంగళ్ళు పంచాయతీ గౌనువారిపల్లి లోని 114-1 సర్వేనెంబర్ భూమి మా తాత పుల్లప్ప, మా నాన్నకు హక్కుగా వచ్చే ఆస్తిని తమకు రాకుండా మదనపల్లి పట్టణంలోని అశోక స్కూల్ అధినేత సుబ్బా రామ నాయుడు అడ్డుకుంటున్నాడని లక్ష్మి దేవి, రాణి, కల్పన, తులసీ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమకు హక్కుగా వచ్చి ఆస్తిని తమకు తెలియకుండా మా నాన్న కృష్ణప్ప దగ్గర సంతకాలు పెట్టించుకుని ఆస్తిని రాయించుకున్నాడు. మా తండ్రి సంబంధించిన భూములో ఆడబిడ్డలకు సంబంధం లేదని ఈ భూములోకి ఎవ్వరు రావడానికి హక్కు లేదని, రౌడీలను తీసుకొచ్చి మాపై దౌర్జన్యం చేస్తున్నాని తెలిపారు. ఈ విషయంగా మదనపల్లి డిఎస్పీ ,సీఐ లకు ఫిర్యాదులు చేసిన ఫిర్యాదు తీసుకోకాకుండా వాళ్లకే వత్తాసు పలుకుతున్నారని బాధితులు వాపోయారు. సుబ్బా సుబ్బరామ ఉచితముకు ప్రాణహాని ఉందని మాకు రక్షణ కల్పించాలని కోరారు. పోలీస్ స్టేషన్ కి వెళ్తే తమపై తప్పుడు కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.

ఇంటర్ అడ్మిషన్లపై ప్రత్యేక డ్రైవ్ పెట్టండి:కలెక్టర్

పది పాసైన ప్రతి విద్యార్థి ఇంటర్, ఒకేషనల్ కోర్సుల్లో ప్రవేశం పొందేలా ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల ప్రిన్సిపాల్ సమావేశంలో జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - రాయచోటి : ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలను చైల్డ్ ఇన్ఫో డాట్ కాం లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో సాయి సుధ కళ్యాణ్ మండపంలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో ఇంటర్లో విద్యార్థులు చేరిక, చైల్డ్ ఇన్ఫో డాట్ కామ్ ఆన్లైన్ నమోదు పై జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ చేసి చైల్డ్ ఇన్ఫో డాట్ కాం లో ఎన్రోల్ చేయాలన్నారు. రాష్ట్ర మొత్తం 60 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఇంటర్ మొదటి సంవత్సరంలోకి జాయిన్ అవుతున్నారు. మిగిలిన 40 శాతం మంది ఎక్కడికి పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 10 పాస్ అయిన ప్రతి విద్యార్థి ఇంటర్ లో ప్రవేశం పొందేల చర్యలు తీసుకుంటుందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణతులై ఇంటర్ మొదటి సంవత్సరానికి చాలా మంది విద్యార్థులు జాయిన్ కావడం లేదు. కళాశాల ప్రిన్సిపాల్ లు, విద్యాశాఖ అధికారులు అడ్మిషన్ల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. జాయిన్ అయిన విద్యార్థుల వివరాలను చైల్డ్ ఇన్ఫో డాట్ కాం లో నమోదు చేయాలన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం పూర్తయిన తర్వాత ఇంకా మిగిలి ఉన్న విద్యార్థుల మీద దృష్టి పెట్టి వారి తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలలో విద్యార్థులు ప్రవేశం పొందేల ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపాల్ లను సూచించారు. డేటా ఎంట్రీ చేయని కాలేజీలవారీగా కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపాల్ ను వివరాలను అడిగి తెలుసుకుని రెండు రోజుల్లో డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డివిఈఓ కృష్ణయ్య నాయక్, ఆర్ ఐఓ రవి, డీఈఓ పురుషోత్తం, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠంలో ఇళ్ళ పట్టాలు మంజూరు చేస్తాం :జెసి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :అనంతపురం గ్రామంలోని సర్వే నెంబర్ 300 లో గ్రామకంఠంలోనే పేదలకు ఇల్లు పట్టాలు అందిస్తామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు .మంగళవారం అనంతపురం గ్రామంలోని గంగమ్మ జాతర సమీపంలో ఉన్న 300 సర్వే నెంబర్లు ఐదు ఎకరాల భూమిలో ఇతరులకు ఇల్లు నిర్మాణం చేపట్టాలని స్పందనలో ఇచ్చిన అర్జీకి ఆయన స్పందించి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 300 లో 5 ఎకరాల మూడు సెంట్లు భూమిలో నిరుపేదలు ఇల్లు నిర్మాణాలు చేసుకున్నారని వీరిలో మరి కొంత మందికి ఇల్లు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారని పూర్తి స్థాయిలో పరిశీలించి నిరుపేదలకు ఇల్లు పట్టాలు అందిస్తామని ఆయన తెలియజేశారు అలాగే సర్వేనెంబర్ 300 లో రాస్తా పరం బోగులు ఇల్లు పట్టాలు ఇవ్వలేమని గ్రామ కంఠంలో ఇల్లు పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మాణాలు చేపడతామని ఆయన లబ్ధిదారులకు తెలియజేశారు.అంతేకాకుండా ఈ సర్వే నంబర్లు ఎవరైనా ఆక్రమించుకున్న వాటిని తొలగించి ప్రభుత్వ భూమిగా గుర్తించి నిరుపేదలకు ఇల్లు పట్టాలు ఇస్తామని ఆయన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ శంకర్ రాజు మండల సర్వేర్ కరిముల్లా ఆర్ఐ సమత్ ఖాన్ పంచాయతీ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి విఆర్ఓ పుష్పరాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు ఉద్యమం

అన్నమయ్య- కడప జిల్లాల ఐఏఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్

విశాలాంధ్ర-రాయచోటి : న్యాయవ్యవస్థలో భాగమైన న్యాయవాదుల సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేసేవరకు భారత న్యాయవాదుల సంఘం - ఐఏఎల్ ఉద్యమిస్తూనే ఉంటుందని అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ అన్నారు. భారత న్యాయవాదుల సంఘం -ఐఏఎల్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాయచోటి ఐదవ అదనపు జిల్లా మెయిన్ గేటు వద్ద ఐఏఎల్ ఆధ్వర్యంలో ఉదయం 11:30 గంటలకు న్యాయవాదుల ధర్నా జరిగింది. ధర్నాను ఉద్దేశించి టి. ఈశ్వర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగాలంటే మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగాన్ని కాపాడుకో వడానికి న్యాయవ్యవస్థ పటిష్టంగా ఉండాలని న్యాయవ్యవస్థ పటిష్ఠంగా ఉండాలంటే న్యాయ వ్యవస్థలో భాగమైన న్యాయవాదులు వారి విధులను సక్రమంగా చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. కానీ చట్ట వ్యతిరేక శక్తులు న్యాయవాదుల విధులకు ఆటంకం కలిగిస్తూ దాడులకు పూనుకుంటున్నారని అందుకే న్యాయవాదుల రక్షణ కోసం రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, చనిపోయిన న్యాయవాదుల కుటుంబాలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 కోట్ల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ ను తక్షణ విడుదల చేయాలన్నారు. రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే నాగిరెడ్డి మాట్లాడుతూ నిరంతరము కక్షి దారుల హక్కుల రక్షణ కోసం సూచనలు సలహాలు ఇస్తున్న న్యాయవాదులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని , ప్రభుత్వం అలాంటి దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమాన్ని పట్టించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని నాగిరెడ్డి అన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ న్యాయవాదులకు ఇంటి పట్టాలను మంజూరు చేసి ప్రత్యేక కాలనీలు ఏర్పాటు చేయాలన్నారు. సీనియర్ న్యాయవాదులు అజంతుల్లా మాట్లాడుతూ న్యాయవాదులు అందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ సహాయ కార్యదర్శి మిఠాయిగిరి ఖాదర్బాషా, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు, ధనుంజయ్ కుమార్,ఆనంద్ కుమార్, కృష్ణయ్య, చిన్నయ్య, రాజకుమారి చంద్రిక, హుమయూన్ భాష, స్పోర్ట్స్ సెక్రటరీ సిద్దయ్య, దేవ పట్ల నాగముని, నాగేశ్వరరావు,ఆదిరెడ్డి నాయక్, రవిశంకర్, టీవీ రమణ, పఠాన్ కిదర్ అలీ ఖాన్, జూనియర్ ఆనంద్ ,రామచంద్ర, మహిళా న్యాయవాదులు కుష్ణమ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో

ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్స్ ప్రధానం

విశాలాంధ్ర - రాయచోటి : శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు కోసం,శ్రీ వెన్సీ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో 45 రోజులు పాటు పైతాన్ లాంగ్వేజ్ ప్రోగ్రామింగ్ అంశంపై నిర్వహించిన ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సి, సి ప్లస్ ప్లస్, మరియు జావా లాంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ స్థానాలను పైతాన్ లాంగ్వేజ్ అధిగమించి,వెబ్ అప్లికేషన్స్, ఎంటర్ప్రైజెస్ అప్లికేషన్స్ మరియు ఎంబెడెడ్ అప్లికేషన్స్ వంటి రంగాలలో పైథాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ పాత్ర కీలకం అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ ,శ్రీ వెన్సీ టెక్నాలజీస్ డైరెక్టర్ కే .వెంకట శ్యామ్, కార్పొరేట్ ట్రైనర్ దుర్గ ప్లేస్మెంట్ అధికారి కె.ఇంతియాజ్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం - ప్రజలకు వరం

విశాలాంధ్ర-పీలేరు: జగనన్న సురక్ష పథకం - పేద ప్రజలకు వరమని వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ జయరామచంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వగళ్ళ గ్రామం లో జగనన్నసురక్ష పథకంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ పథకంలో 11రకాల సేవలు ఉంటాయని అర్హత అయిన ధ్రువపత్రాలకు తక్షణమే సర్టిఫికెట్స్ జారిచేయబడుతయని తెలిపారు.ఇందులో వాలంటీర్లు, గృహసారథలు, పంచాయతీ కార్యదర్శి లిపిక, డిజిటల్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి. సచివాలయం సిబ్బంది సచివాలయ కన్వీనర్లు జయరామచంద్రయ్, పటాన్ ఖాదర్ బాషా పాల్గొని ప్రజల నుండి తెలుసుకొని ఈనెల 11వ తేదీన సచివాలయంలో సమావేశం నిర్వహిస్తామని అన్నారు.ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొంటారని తమ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తారని తెలిపారు.

సీట్లు పొందిన విద్యార్థులు కళాశాలలో జాయిన్ కావాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఏపీ మోడల్ స్కూల్లో 2023 24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరవ తరగతి మొదటి ఇంటర్మీడియట్ లో దరఖాస్తు చేసుకొని ఎంపికైన విద్యార్థులు ఈనెల ఆరో తేదీ లోపు పాఠశాలలో సర్టిఫికెట్లు అప్పగించి చేరాలని ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డిలు తెలిపారు. ఆరో తేదీ లోపు పాఠశాలలో చేరకపోతే సీట్లు కేటగిరి వారికి కేటాయిస్తామని ఆయన తెలియజేశారు. పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు వెంటనే పాఠశాలలో చేరాలని ఆయన తెలియజేశారు.

6న పీలేరు సీఎన్ఆర్ కళాశాలలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-పీలేరు: ఈ నెల 6వ తేదీన 25 కంపెనీలు పాల్గొనే మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు పీలేరులోని సీఎన్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చింతల విజయభాస్కరరెడ్డి తెలిపారు. జాబ్ మేళా ఏర్పాట్లపై మంగళవారం ఆయన తమ కళాశాలలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. సుమారు 5 వేల ఖాళీల భర్తీ లక్ష్యంగా దేశవ్యాప్తంగా పేరెన్నికగల 25 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని తెలిపారు. పీలేరు వాసి, చెన్నైలోని సీసీఐ సీనియర్ డైరెక్టర్ అయ్యల రెడ్డికిరణ్ బాబుచొరవతో ఆ సంస్థలు జాబ్ మేళాలో పాల్గొనేందుకు అంగీకరించాయన్నారు. పుట్టిన ఊరికి మంచి చేయాలన్న సంకల్పంతో ఆయనఆ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి ఒప్పించారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్ నుంచి పీజీ దాకా చదవుకున్న 18 ఏళ్ల నుంచి 26 ఏళ్ల మధ్యనున్న నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరు కావచ్చునన్నారు. గురువారం ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 6 గంటల దాకా జాబ్ మేళా ఉంటుందని విజయభాస్కర్ తెలిపారు. ఆరోజున జాబ్ మేళాతోపాటు ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు



విశాలాంధ్ర-గాలివీడు: మామిడి పంట కోత తర్వాత సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానవన శాఖ అధికారిణి టి.నాగమణి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని సీసీ పల్లె గ్రామంలో మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరించవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి కాయల కోత తర్వాత 15 నుండి 20 రోజులు చెట్లకు విశ్రాంతినిచ్చిన తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలన్నారు.అనంతరం లీటరు నీటిలో 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారీ చెయ్యాలని తెలిపారు.వివిధ దశల్లో చెట్టు ఎదుగుదలకు అవసరమైన ఎరువులను ఏవిధంగా పిచికారీ చేయాలన్న అంశాలను క్షుణ్ణంగా వివరించారు.ప్రతీ మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఆర్బికె సిబ్బంది రాణాప్రతాప్,వికాస్ కుమార్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మన్యం వీరుడి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు 125 వ జయంతి వేడుకలు మంగళవారం ఉదయం క్షత్రియ సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అల్లూరి సీతారామరాజు దేశం కోసం చేసిన పోరాట స్ఫూర్తిని, దేశ భక్తిని వివరించి ఆయన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, పాలెంకోట రత్నమ్మ, వైఎస్ అన్వర్ భాష, తొండం రాజేంద్ర, శ్రీరాం వినోద్,పందేటి జనార్దన్ రాజు, ఆర్వీ రమణ, క్షత్రియ సేవా సంఘం నాయకులు జయప్రకాష్ నారాయణవర్మ, గద్దం చంగల్‌రాజు, వెంకటేశ్వరరాజు, ముద్దలూరు సుబ్బరామరాజు, కొందూరు సుదర్శన్ రాజు, కంపరాజు నాగేంద్ర రాజు, గజపతిరాజు, సంగరాజు రవికుమార్ రాజు, విజయభాస్కర్ రాజు, తదితరులు కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. టిడిపి కస్తూరి విశ్వనాథ నాయుడు, మాచినేని విశ్వేశ్వరనాయుడు, కమతం నాగరాజు, పులెల రమేష్ బాబు, కొమ్మా శివ, పోకల మణి, రాజశేఖర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, వరికూటి నాగరాజు, సర్పంచ్ కారుమంచి సంయుక్త తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయండి

విశాలాంధ్ర-గాలివీడు: రానున్నది ఎన్నికల ఎడాదని తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో టిడిపి మండల పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించ దానికి ప్రతి ఇండ్లు తిరగాలన్నారు .ప్రధానంగా ప్రతి కార్యకర్త ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారితో మమేకం కావాలని తెలిపారు. మండలంలోని 44 పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ ఓట్ల వెరిఫికేషన్ పగడ్బందీగా చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకట శివారెడ్డి, మాజీ సర్పంచులు భద్రప్ప నాయుడు, మహమ్మద్ రియాజ్, చిన్నపరెడ్డి,ప్రభాకర్ నాయుడు,మాజీ నీటి సంఘం అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, మండల టిడిపి నాయకులు వీర రాఘవులు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

విచిత్ర సమాచారం-రైతుల అయోమయం

విశాలాంధ్ర-రామసముద్రం: మండల కేంద్రమైన రామసముద్రం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద విచిత్ర సమాచారం ఉంది దీంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు . వ్యవసాయ శాఖ అధికారుల పేర్లు వద్ద చనిపోయిన అధికారి పేరు మరొకచోట బదిలీ అయిన అధికారి పేరుఉండడం గమనార్హం. అంతే కాకుండా జిల్లాలు మారిన ఇక్కడ సమాచారంలో మారలేదు. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సమాచార అధికారుల పేర్లు వారి మొబైల్ నెంబర్లు పాతవే ఉండడం విడ్డూరంగా ఉంది. జిల్లాలు మారి మొబైల్ నెంబర్లు మారిన పాత నెంబర్లు ఉండడం పై పలువురు ఇదేమి విచిత్రమని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సమాచార బోర్డులో సమాచారలోపం లేకుండా చూడాలని మండల రైతులు ప్రజలు కోరుతున్నారు

విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మన్యం దొర అల్లూరి సీతారామరాజు గొప్ప విప్లవకారుడని బీసీ వేదిక ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ పేర్కొన్నారు. బీసీ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 125వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు తల్లి ముద్దుబిడ్డ విప్లవ వీరుడు దేశ ప్రజలను బ్రిటిష్ వారి అరాచక పాలన నుంచి విముక్తి కల్పించిన గొప్ప మహనీయుడైన ఆయన కొనియాడారు. నిరంతరం బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేస్తూ మన్యం ప్రజలు కోసం ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప వ్యక్తిని అన్నారు. పెత్తందారుతనాన్ని ఎదిరించి దేశ స్వతంత్రం కోసం

అహర్నిశలు పోరాటం చేసిన విప్లవాలని రగిలించిన విప్లవ వీరుడు అల్లూరు సీతారామరాజు అని ఆయన అన్నారు. అటువంటి వీరుల విశ్వవినంత కాలం ప్రజల హృదయాలలో ధ్వనిస్తూనే ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య కొర్లకుంట కృష్ణ పటేల్ సాదుల్లా ఖాన్ బసయ్య రమణ వెంకటేష్ శ్రీను పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ భారీ గేట్లను ఢీకొన్న స్కూటర్-ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర - రామాపురం : కర్నూలు - చిత్తూరు 40 వ జాతీయ రహదారిలోని రామపురం మండలం నీలకంటరావుపేట పంచాయతీ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన భారీ గేట్లను మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటర్ డీ కొని స్కూటర్ లిస్టులు సదాశివ. రాజగోపాల్ రెడ్డి లకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం నల్లగుట్టపల్లి పంచాయతీ రాచపల్లికి చెందిన రాజగోపాల్ రెడ్డి తన సొంత పని పైన రామాపురం నుంచి గువ్వల చెరుకు వెళ్తుండగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద నిలబడి ఉండగా వెనుకు వైపు నుంచి రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీ చెందిన సదాశివ తన సొంత పని మీద స్కూటర్లో రాయచోటి నుంచి కడపకు వెళుతుండగా మార్గమధ్యలోకి రామాపురం మండలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన భారీ గేట్లను ఢీకొని ప్రక్కన నిలబడి ఉన్న స్కూటర్సను ఢీకొన్నది వారి ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి రామపురం ఎస్ఐ పోలీస్ సిబ్బంది చేరుకొని గాయపడిన వారిని పోలీస్ వాహనంలో చికిత్స కోసం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

జగనన్న సురక్ష పథక కార్యక్రమన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: జగనన్న సురక్ష పథక కార్యక్రమన్ని విజయవంతం చేయలని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పెద్దరెడ్డి రామచంద్రా రెడ్డి సమావేశ మందిరంలో పీలేరు 2సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.అనంతరం జగనన్న సురక్ష పథకంలో అర్హత ఉన్న ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికీ సర్టిఫికెట్స్ జారిచేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిత ఆనంద్,వైసీపీ యూత్ లీడర్ ఉదయ్, మాజీ సర్పంచ్ హ్యామయున్, షబ్బీర్, మునీర్, షాజహాన్, ఎంపీడీఓ మురళి మోహన్ రెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమంలో నవశకం జగనన్న ప్రభుత్వం

- జగనన్న సురక్ష ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- అన్నమయ్య జిల్లా ఎంపిపి ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : సంక్షేమం లో నవశకాన్ని జగనన్న ప్రభుత్వం స్థాపించింది అని అన్నమయ్య జిల్లా ఎంపిపి ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కస్తూరిరాజు గారి పల్లె, కురునూతల గ్రామాల్లో నీ సచివాలయం ఆవరణంలో వాలంటీర్లు , గ్రామ ప్రజలు, మహిళలుతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంపై సమావేశం ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో రంగస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారనీ ,వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవసరమైన 11 సర్వీసులు సర్టిఫికెట్ లు వెంటనే ఉచితంగా అందజేస్తారని ప్రజలకు తెలియజేసారు.సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మండల కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామము పరిధిలోనే ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ లను ఉచితంగా గ్రామ సచివాలయం లోనే అందిస్తూ ఉండడం అభినందనియమన్నారు.రాయచోటి ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తన మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా వదులుకున్నారనీ , మరో మారు శ్రీకాంత్ రెడ్డి నీ గెలిపించుకునీ మంత్రిగా చేసుకోవాలని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం క్యాస్ట్, ఇన్కమ్, బర్త్, ఫ్యామిలీ, సర్టిఫికెట్ లను అందిస్తుందన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు వారు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు,తహాశిల్దార్ ఉదయ్ శంకర్ రాజు, ఎంపిడివో వెంకట్రమన రెడ్డి, కో అప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ సిద్ధక హరిత రెడ్డి,రమణయ్య, సిద్ధక నాగిరెడ్డి,ఎంపిటిసి లోమడ రామసుబ్బమ్మ ,జే.సి.ఎస్.లక్ష్మినారాయణ,ఉప సర్పంచ్ లు రా, చిన్నప్ప , రంబసిరెడ్డి,శ్రీను, రామ్మోహన్ రెడ్డి,సుబ్బయ్య,రామ నరసింహ యాదవ్,ఉప్పు శ్రీను, రెడ్డెయ్య, జగన్ మోహన్ రెడ్డి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర- రాయచోటి : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి చిరస్మరణీయమని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణంలో అల్లూరి సీతారా మరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అల్లూరి సీతారామరాజు లోని దేశభక్తి, నిస్వార్థ సేవ, ధైర్యసాహసాల గురించి విద్యార్థులందరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు రెడ్డయ్య రెడ్డి, రామయ్య ,ఉమాదేవి, నబి రసూల్, శంకరయ్య, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

జువైనల్ జస్టిస్ బోర్డ్ లో దరఖాస్తుకు ఆహ్వానం

విశాలాంధ్ర-మదనపల్లి: బాలల సంక్షేమము సంస్కరణల సేవల శాఖ ఆధ్వర్యంలో, జువెనైల్ జస్టిస్ పిల్లల రక్షణ సంరక్షణ చట్టం 2015/సవరించబడిన చట్టం 2021 ప్రకారం, రాష్ట్ర సంచాలకులు, బాలల సంక్షేమము మరియు సంస్కరణల సేవల శాఖ వారి ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాల్లో చైర్ మెంబర్లుగా మరియు జువెనైల్ జస్టిస్ బోర్డులలో సోషల్ వర్కర్ మెంబర్లుగా సేవలు అందించుటకు గాను. అర్హతలు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జి.లక్ష్మీపతి, అదనపు జిల్లా పరివీక్షణాధికారి, మదనపల్లి, అన్నమయ్య జిల్లా వారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నిర్దేశించబడిన ప్రొఫార్మా లో నింపబడిన దరఖాస్తుతో పాటు అన్ని కాపీలు జతచేసి దరఖాస్తును ఈ నెల 13వ తేదీ లోగా విజయవాడలోని డైరెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. ఇతర వివరాలను కాలము నుండి పొందవచ్చునని, దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలని తెలిపారు. అభ్యర్థులకు తదుపరి సమాచారం కావలసిన యెడల జిల్లాలోని శాఖ అదనపు జిల్లా పరివీక్షణ అధికారి, జి. లక్ష్మీపతి వారి ఫోన్ నెంబర్ 9701386650 లలో సంప్రదించవచ్చు నని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నరు.

ఎస్ఎండి రఫీ అన్సారీ కీ సన్మానం

విశాలాంధ్ర-పీలేరు:11వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఇన్చార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎం.డి. రఫీ అన్సారీ కి బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. పీలేరుకు చెందిన ప్రముఖ న్యాయ వాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులైన ఎస్ఎండి రఫీ అన్సారీ 11వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఇన్చార్జి పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమితుల య్యారు. ఈ సందర్భంగా బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు లు ఎ. బలరాం ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి ఎన్టీఆర్ నఫీస్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మహబూబ్ బాషా,పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, నాయకులు బాలాజీ,కృష్ణ, వెంకటరమణ, గురుమూర్తి, రామయ్య, సింధూజా,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణ మనందరి బాధ్యత....

విశాలాంధ్ర-తొండూరు: దోమల నియంత్రణ మనందరి బాధ్యతని తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రేష్మా అన్నారు. తొండూరులో ఆశాడేని పురస్కరించుకుని మంగళవారం డెంగ్యూజ్వరాల నివారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అలాగే ఇంటింటా డిడిటి పిచికారి చేశారు. డాక్టర్ రేష్మా మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైందన్నారు. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో అక్కడక్కడ వర్షాలు కూడా కురుస్తున్నాయన్నారు. కావును వర్షపునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. నిల్వవున్న నీటిలో దోమలు వాటి సంతానోత్పత్తి వృద్ధి చెందుతుందన్నారు. దోమల కాటు వల్ల డెంగ్యూ, చికున్న గున్యా, మెదడువాపువ్యాధి, మలేరియా, ఫైలేరియాసిస్‌తో పాటు వివిధ రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంచిన తొట్లు, మరిన్ని పాత్రలపై మూతమూసి ఉంచాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పిపుచ్చుకునే దుస్తులను ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాల్సి ఉందన్నారు. సాయంత్రం ఐదు గంటలు తర్వాత ఇంటి కిటికిలు మూసివేయాలన్నారు. దీని వల్ల దోమలు ఇళ్లలోకి ప్రవేశించే అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, డిపిఎమ్ రమణారెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి చిరస్మరణీయం: కలెక్టర్

విశాలాంధ్ర - రాయచోటి : అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి చిరస్మరణీయమని కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్య సాహసాలు, త్యాగనిరతి యువతకు స్ఫూర్తిదాయక ఆదర్శాలని కలెక్టర్ తెలిపారు. గిరిజనుల హక్కులను కాపాడేందుకు తన ప్రాణాలను పణంగా పెట్టిన మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం ఆదర్శప్రాయమన్నారు. పరాయి పాలకుల దోపిడీ, దమనకాండల నుండి విముక్తి కొరకు గిరిజనులను చైతన్యపరచి అల్లూరి సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో అపూర్వ ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, సమాచార శాఖ డిపిఆర్ ఓ పురుషోత్తం, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పలువులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మార్నింగ్ విజిట్‌లో కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా కడప నగర అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అంబేద్కర్ సర్కిల్ టు వై జంక్షన్, దేవుని కడప రోడ్ కె సి కెనాల్ రోడ్, గోకుల్ లాడ్జి రోడ్డు వైడెనింగ్ పనులను ఇంజనీరింగ్ విభాగ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులు , ఆర్అండ్ బి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.అంబేద్కర్ సర్కిల్ టు వై జంక్షన్ వరకు డ్రైన్ పనులను లెవెలింగ్ ఆధారంగా ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి బాగా అధికారులకు ఆదేశించారు. వై జంక్షన్ నుండి అప్సరా వరకు డ్రైన్‌పై ఉన్నటువంటి ఎంక్రోచ్మెంట్స్ తొలగించు విధంగా చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. దేవుని కడప రోడ్డు విస్తీరణ పనులలో భాగంగా కృష్ణ సర్కిల్ నుండి మాసాపేట వరకు డ్రైన్ ఏర్పాటు చేయుటకు పనులను మొదలుపెట్టావలసిందిగా అధికారులకు ఆదేశించారు. మాసాపేట సర్కిల్ వద్ద నుండి దేవుని కడప వరకు 100 అడుగుల రోడ్డు నిర్మించుటకు ఎంక్రోచ్మెంట్ పనులను ఆరంభించుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా టౌన్ ప్లానింగ్ విభాగా అధికారులకు ఆదేశించారు. గోకుల్ లాడ్జ్ రోడ్డు నుండి కృష్ణ సర్కిల్ వరకు రోడ్డుని పరిశీలించి ఎంక్రోచ్మెంట్ పనులను ప్రారంభించవలసినదిగా టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ.ఈఈ. డిఈ కరిముల్లా ఎసిపి నాగేంద్ర సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

ఊరికే ఉంటే ఉద్యోగాలు రావు.. పోరాడి సాధించుకుందాం రండి..

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల పిలుపు

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలో ఉన్న చదువు కున్న నిరుద్యోగులు ఊరకే ఉంటే ఉద్యోగాలు రావని పోరాడి సాధించుకుందాం రండిని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు టి ఎల్ వెంకటేష్,జాక్కల వెంకటేష్ జిల్లాలోని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. జులై 6 తారీఖున ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా ఉన్న సందర్భంగా దానికి సంబంధించిన కరపత్రాలను స్థానిక కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని అదేవిధంగా ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు వెంటనే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని, పశు సంవర్తక శాఖలో ఉన్న యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ ఉద్యోగాలు భర్తీ చేసి గ్రామ వార్డు సచివాలయంలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలు తో పాటు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల పైచిలుక ఉద్యోగాలు, ఇవ్వడంతోపాటు ప్రతి ఏటా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ లు భర్తీ చేయాలన్నారు , కళాశాలలో ,యూనివర్సిటీలో టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్ట్ ల భర్తీ తదితర డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నా నిర్వహిస్తున్నామని జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున యువత తరలి రావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏ ఐవైఎఫ్ నాయకులు అరుణ కుమార్, తిరుమల, దేవా, ప్రసాద్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి
- ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఇన్చార్జి యం.గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా డే సందర్భంగా రాయచోటి పట్టణంలో ని పలు ఆశా కార్యకర్తలతో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గంగాధర్, ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు.మాట్లాడారు. ఈ సందర్భంగా గంగాధర్ ,సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల నుంచి వెట్టి చాకిరీ చేయించుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు ఐక్యంగా సంఘటితమై హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ ఉద్యోగికీ భద్రత లేదని, ఉద్యోగులు తమ సమస్యలను లేవనెత్తిన ప్రతి సందర్భంలో వారి నోరు మూయించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రతినెలా మొదటివారంలోనే వేతనాలు ఇవ్వాలని, రాష్ట్ర సంక్షేమ పథకాలు అమ్మబడి ఇల్లు ఇంటి స్థలాలు వైయస్సార్ చేయూత విద్యాధీవెన వంటి పథకాలు అమలు చేయాలని కోరారు.జిల్లాలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీ చేయాలని, పాపులేషన్ ఎక్కువగా ఉన్న ప్రాంతంలో అదనంగా ఆశాను నియమించాలని ఆన్ లైన్ యాపులు అప్లోడ్ వర్క్ ఆశా కార్యకర్తల నుంచి చేయించరాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ కుమార్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి కృషి సింబాయి యోజన పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ముడమాల పంచాయతీలో ఉన్న రైతులకు సబ్సిడీ ద్వారా ప్రధానమంత్రి కృషి సింబాయి యోజన పథఖం కింద రైతులకు పనిముట్లను ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, అడిషనల్ పీడీ నాగరత్నమ్మలు చేతులమీదుగా పంపిణి చేశారు. ఎస్సీ, ఎస్టీలకు రైతులకు 90శాతం సబ్సిడీతో, బీసీ, ఓసీ రైతులకు 80శాతం సబ్సిడీలతో (పీఎస్ఐ) నిధులతో 133మంది రైతులకు 35,37073 నిధులతో పనిముట్లను మందు పంపులు, వాటర్ పైపులు, సేద్యానికి ట్రాక్టర్ గొర్రు, పనిముట్లు పాడి పశువులకు సంబంధించిన గడ్డి మిషన్లు యంత్రాలను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహాయంతో రైతులకు ప్రధానమంత్రి కృషి సింబాయి యోజన పథకం వాటర్‌షెడ్ ద్వారా డబ్ల్యూ డిసిపిఎంకెఎస్‌వై పథకాం ద్వారా (పిఎస్ఐ) నిధులతో రైతులకు సబ్సిడీతో పనిముట్లు పంపిణి చేయడం జరిగిందని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని కావాల్సిన రైతులు భూమి పాస్‌బుక్‌లను వివరాలు వాటర్ షెడ్డు కమిటీ చైర్మెన్‌లకు అధికారుల వద్ద నమోదు చేయించుకోవచ్చుని తెలిపారు. అనంతరం పలుగురోళ్ల పల్లె పంచాయతీలో రైతులకు కూడ ఈ పథకం ద్వారా పనిముట్లను జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సర్పంచ్ సోమిరెడ్డి పల్లె మరియమ్మ, వాటర్‌షెడ్ కమిటీ చైర్మెన్ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు రత్నకుమార్‌యాదవ్, మండల ఉపాధ్యక్షురాలు లలితమ్మ, ఎంపీటీసీ సభ్యులు, ధర్మ వైసీపీ సీనియర్ నాయకులు శీలం రామసుబ్బారెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంకటసుబ్బయ్య, వెలుగు ఏపీఎం, వాటర్‌షెడ్ అధికారి పీడీ, డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్, ఈఓపీఆర్డీ జాన్‌కెనడీ, వైకాపా నాయకులు పాలరామిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు చెన్నకృష్ణారెడ్డి, భార్గవి తండ్రి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే చిత్తూరు సహకార డెయిరీ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి మాట తప్పిన జగన్ రెడ్డి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అధికారంలోకి వస్తే చిత్తూరు సహకార డెయిరీనీ పునరుద్ధరిస్తామని చెప్పిన జగన్ రెడ్డి మాట తప్పి మడమతిప్పి ప్రభుత్వం సహాయం చేయకపోగా తన కేసుల మాఫీ కోసం కమిషన్ల కోసం గుజరాత్ కు చెందిన అమూల్ కు కట్టబెట్టడం ఎంత దారుణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన రాష్ట్రానికి చెందిన సహకార డెయిరీ లను కాదని గుజరాత్ కు చెందిన అమూల్ కు ఇక్కడి ప్రజా సంపదను దోచిపెడుతున్నారన్నారు సహకార డై యి రీ లను నిర్వహించే సత్తా ఇక్కడి వారికి లేదా? తెలుగువారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు జగన్ రెడ్డి గారు సహకార డెయి రీ లకు ఒక్క రూపాయి సహాయం కూడా చేయలేదు అని అన్నారు డెయిరీ నీ తన కేసుల మాఫీ కోసం ఎక్కడో గుజరాత్ కు చెందిన అమూల్ కు ఏడాదికి కోటి రూపాయలు లీజుపై 99 ఏళ్లకు అప్పగించారు ఇది పాడి రైతులకు ద్రోహం చేయడం కాదా అని జగన్మోహన్ రెడ్డి గారికి ప్రశ్నించారు చిత్తూరు డైరీ కి చెందిన 650 కోట్ల ఆస్తి ని అమూల్ కు కట్టబెట్టారు చిత్తూరు డైరీ కి చిత్తూరు నగరంలో కలెక్టరేట్ సమీపాన ప్రధాన రహదారి మీద 33 ఎకరాల స్థలం ఉంది దీనిని కాజేశారు వీకోట మదనపల్లి పీలేరు శ్రీకాళహస్తి పిచ్చటూరు నందు ఐదు చిల్లింగ్ సెంటర్ లు ఉన్నాయని అన్నారు జర్మనీ జపాన్ వంటి విదేశాల నుండి తెప్పించిన సంపద సామాగ్రి విలువ 30 కోట్ల పైన ఉంటుందన్నారు రాష్ట్ర సంపదను అప్పనంగ అమ్ములు కు కట్టబెడుతున్నారన్నారు అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాదిలోనే జగన్ రెడ్డి సహకార డైరీలకు పునరుద్ధరిస్తామని రెండవ ఏడాది సహకార డైరీలకు పాలు పోసే ప్రతి పాడి రైతుకు లీటరు కు నాలుగు రూపాయలు చొప్పున రాయితీ ఇస్తామని చెప్పిన జగన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు హామీలన్నీ ఇప్పుడు తుంగలో తొక్కారని ఇప్పటికైనా పాడి రైతులకు మేలు చేకూరేలా జగన్ రెడ్డి వ్యవహరించాలని అమూల్కు వత్తాసు పలకడం మానుకోవాలన్నారు ఈ సమావేశంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అతావుల్లా తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు ఇనాం తెలుగు యువత నాయకులు హాజైఫ్ నూర్ మొహమ్మద్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులతో ప్రజలకు ఇబ్బంది

-ఏపీ బహుజన సమైక్య సంఘం స్టేట్ ప్రెసిడెంట్ ఏ బాలయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మద్యం షాపులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై మంగళవారం కలెక్టర్ భవనంలో కలెక్టర్కు వినతి పత్రం ఆంధ్రప్రదేశ్ బహుజన సమైక్య సంఘం స్టేట్ ప్రెసిడెంట్ ఏ బాలయ్య సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లా పెండ్లిమర్రి మండల కేంద్రంలో రెండు కిలోమీటర్ల దూరంలో వెల్లటూరులో ఒక మద్యం షాపు 13 కిలోమీటర్లు దూరంలో ఉన్న నంది మండలంలో ఒక మద్యం షాపు ఈ విధంగా మండలంలో రెండు మద్యం షాపులు ఉన్నాయని తెలిపారు. 20 రోజుల క్రితం కడప దగ్గర ఇర్కాన్ సర్కిల్ లో ఉండే బ్రాందీ షాప్ ను పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా 100 మీటర్ల దూరంలో రేకుల షెడ్డులో ఏర్పాటు చేశారని అక్కడ కుటుంబాలు నివసిస్తుండగా ప్రజలు ఈ బ్రాందీ షాపు వలన నిత్యం త్రాగుబోతులు వస్తూ అక్కడ నివసిస్తున్న ప్రజలకు కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్కుకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ఈ బ్రాందీ షాపు పెండ్లి మరి మండలంలో పెట్టడానికి కారణం వెల్లటూరు గ్రామంలో నివసిస్తున్న విశ్వనాథ్ రెడ్డి అనే వ్యక్తి గతంలో బ్రాందీ షాపులు ఉండేవని ఇతను సి లిక్కర్ తయారు చేసి బ్రాందీ షాపుల్లో ప్రభుత్వ మద్యములతో పాటు తను స్వయంగా తయారు చేస్తున్న మందులు కూడా అమ్మేవారిని తెలిపారు. గతంలో పెండ్లిమర్రిలో మా సంఘం తరఫున ధర్నాలు నిర్వహించిన ఫలితం లేదన్నారు దయవుంచి కలెక్టర్ చొరవ తీసుకొని మద్యం షాపులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు బి విజయ, రాష్ట్ర సెక్రెటరీ వల్లపు రోజా, కె బాబు, భాను, ఓబులేసు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

గాన గంధర్వుడు ఎస్పీ బాలుకు భారతరత్న ఇవ్వాలి

పీలేరు కళాకారులు, సామాజికవేత్తల డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు: ఎస్పీ బాలసుబ్రమణ్యం కు "భారత రత్న" ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని పీలేరు కళాకారులు, సామాజిక వేత్తలు డిమాండ్ చేశారు. స్థానిక వివిస్ నర్తనశాలలో మంగళ వారం ఉదయం ఎస్పీ బాలసుబ్రమణ్యం 77వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాలు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు, కళా కారులు, సామాజిక వేత్తలు మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రమణ్యం బహుముఖ కళా ప్రజ్ఞాశాలి అని అన్నారు. 50 సంవత్సరాలలో సుమారు 50 వేలు పాటలు 13 భాషల్లో 50వేల పాటలుపాడి అందరి హృదయాల్లో సుస్థిర స్థానం పొందారని అన్నారు. ఆయన సుదీర్ఘ ప్రస్థానంలో ఆరు జాతీయ పురస్కారాలు, ఆరు ఫిలింఫేర్ (దక్షిణ భారత) పురస్కారాలు, ఒక ఫిలింఫేర్ (జాతీయ) పురస్కారం అందుకున్నారు. 25 సార్లు ఉత్తమ గాయకుడు గా ,ఉత్తమ సంగీత దర్శకుడుగా,ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్ట్ గా,ఉత్తమ సహాయ నటుడుగా నంది పురస్కారాలు అందుకున్నారు. అతి ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. ఈటీవీలో పాడుతా తీయగా ద్వారా ఎంతో మంది గాయని గాయకులను తెలుగు చిత్ర సీమకు పరిచయం చేశారు. ఆయన మిమిక్రీ కళాకారుడు కావడంతో ఏ నటుడుకి పాడిన ఆ నటుడు పాడినట్లుగానే ఉండేదని అన్నారు. ఏ భాషలో పాడినా ఆ భాష గాయకుడు పాడినట్లుగానే ఉండేదని కొనియాడారు. ఎస్పీ బాలు మన తెలుగువాడు కావడం మనకెంతో గర్వకారణమని అన్నారు. దురదృష్టవశాత్తు అలాంటి మహానుభావుడు కరోనా మహమ్మారికి భలై మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలు మన మధ్య లేకపోయినా వారి పాటలు ఎప్పుడూ మన హృదయంలో మ్రోగుతునే ఉంటాయని ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిస్ నర్తనశాల వ్యవస్థాపకులు, కళాకారుడు మయూర్ నాథ్ శర్మ, మన సంస్కృతి కళా సంస్థ (తిరుపతి) వ్యవస్థాపకులు కలకట రెడ్డెప్ప, గౌరవ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త, పాత్రికేయులు జానం గంగిరెడ్డి, కళాకారుడు, పాత్రికేయులు ఆల్ ది బెస్ట్ ఖాదర్ బాషా, గాయకుడు మరియు పాత్రికేయులు షేక్ మస్తాన్ సాహెబ్ , ఫైన్ బాబ్జాన్, ఎస్పీ బాలు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రధాన పార్టీ నాయకులు యుసిసిపై ఉలకరు పలకరు

- పార్టీలకతీతంగా అందరు వ్యతిరేకిస్తాం..ఐక్యతతో ఎదుర్కొందాం
- ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు సలావుద్దీన్ పిలుపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని ప్రధాన పార్టీ నాయకులు ఏ ఒక్కరు యూనిఫామ్ కామన్ సివిల్ కోడ్ పై ఉలకడం లేదని పలకడం లేదని పార్టీలకతీతంగా వ్యతిరేకిద్దాం, ఐక్యతతో ఎదుర్కొందాం అని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ పిలుపునిచ్చారు. ఏ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు యుసిసి వల్ల జరిగే అనర్ధాలు తెలిపి జాగృతి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యూనిఫామ్ కామన్ సివిల్ కోడ్ కు వ్యతిరేకంగా అవగాహన సదస్సులు, జాగృతి కార్యక్రమాలు చేపట్టాల్సిన నాయకులు లా కమిషన్ అభిప్రాయ సేకరణ గడువు దగ్గర పడుతున్న కిమ్మనకుండా చీమకుట్టినట్లు కూడా లేకుండా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. బిజెపి రానున్న 2024 లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఒడిపోతుందన్న భయంతో కొత్త నైనాదానికి తెరలేపిందన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే యోచనలో ఉందన్నారు. అందుకు లా కమిషన్ ప్రజల అభిప్రాయాలను ఈ నెల జులై14 వతేది వరకు తీసుకుంటుందన్నారు. ముస్లిం మైనార్టీ ప్రజా ప్రతినిధులతో పాటు. అన్నివర్గాల ప్రజా ప్రతినిధులు, మేధావులు, విద్యావంతులు ఈ విషయం పై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న ముస్లిం నాయకులు, ముస్లిమేతర నాయకులు ముందుకు వచ్చి ప్రజలలో అవగాహన కల్గించాలన్నారు. యూనిఫామ్ కామన్ సివిల్ కోడ్ వల్ల ముస్లిం, క్రైస్తవులకే కాదు 6,247 బిసి, ఎస్సి, ఎస్టీ కులాలకు సైతం పెద్ద ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. భారత దేశంలో వివిధ మతాలు, వివిధ జాతులు, వివిధ సంస్కృతులు, వివిధ సంప్రదాయా, ఆచారాలతో జీవిస్తూన్నరన్నారు. వివాహాలు, అంత్యక్రియలు ఇలాంటి కార్యక్రమాల్లోనే విధానాలు వేరు, వేరుగా ఉంటాయన్నారు. బిజెపి మనువాదాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాయనుందన్నారు. ప్రజలంతా ఈ కామన్ సివిల్ కోడ్‌కు వ్యతిరేకంగా ఒక్క తాటిపై రావాలని పిలుపునిచ్చారు. అందరు ముందుకు వచ్చి కార్యాచరణ రూపొందించి కార్యక్రమాలు చేపడదామన్నారు. మతాలకు, కులాలకు, రాజకీయాలకు అతీతంగా కామన్ సివిల్ కోడ్ అమలోకి రాకుండా ఉండేందుకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

విద్యార్థి మృతిపై విచారణలో కీలక అంశాలు వెల్లడి ఎస్పీ

విశాలాంధ్ర-కడప : భీరం శ్రీధర్ రెడ్డి స్కూల్లో ఆరో తరగతి విద్యార్థి సోహిత్ (11) ఐదవ మేడపైన నుంచి క్రింద పడి మృతి చెందిన సంఘటనలో సీ.సీ టివి ఫుటేజి ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలన తరువాత నిర్ధారణ చేస్తామని ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. జువైనల్ జస్టిస్ సెక్షన్ 75 క్రింద పాఠశాల యాజమాన్యం, సిబ్బందిపై కేసు నమోదు. ఐదో అంతస్తు నుంచి ఎందుకు క్రింద పడ్డారనే దానిపై విచారణ సాగుతోంది. ఖాజీపేట మండలం కొత్తనెల్లూరు గ్రామంలోని భీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 19.6.2023వ తేదిన మామిడిశెట్టి సోహిత్ (11) అను విద్యార్థి భీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో హాస్టలర్‌గా 6వ తరగతిలో జాయిన్ అవడం జరిగినది. సదరు విద్యార్థి 1.7.2023 వ తేదిన తెల్లవారుజామున కడుపునొప్పిగా ఉన్నదని చెప్పగా వెంటనే స్కూల్ యాజమాన్యం విద్యార్థి తల్లి తండ్రులకు ఫోన్ ద్వారా తెలిపారు. వారు వెంటనే చెన్నూరులో ఉన్న సమీప బంధువులను స్కూల్ వద్దకు పంపి, వారి ద్వార మామిడిశెట్టి సోహిత్‌ను చికిత్స నిమిత్తము చెన్నూరులో ఆర్ఎంపీ డాక్టర్ వెంకటేష్ వద్ద ప్రథమ చికిత్స చేయించుకొని, రెండు గంటలు అయినా కూడా కడుపు నొప్పి తగ్గలేదని విద్యార్థి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడని, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా అక్కడ వైద్యులు 1.7.23 వ తేది 9.15 గంటలకు విద్యార్థి చనిపోయినాడని నిర్ధారించారు. ఈ విషయమై విద్యార్థి తల్లితండ్రులు ఫిర్యాదు మేరకు ఖాజీపేట పోలీస్ స్టేషన్ నందు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మైదుకూరు రూరల్ సీఐ వై.నరేంద్ర రెడ్డి విచారణ చేపట్టినారు.

విచారణలో సీసీ ఫుటేజీల ద్వారా తెలిసిన వాస్తవాలు: దర్యాప్తులో, 2.7.2023 వ తేదిన మృతుడు సోహిత్ మృతదేహం పై విచారణ జరిపి శవపరీక్షకు పంపారు.30.6.2023 న రాత్రి 9.10 గంటలకు యుకేజీ పేరుతో ఉన్న కెమెరా ప్రకారం, చనిపోయిన సోహిత్ ఇతర విద్యార్థులతో కలిసి హాస్టల్ గదిలో హుషారుగా పడక ఏర్పాట్లు చేసుకున్నాడు. 1.7.2023 ఉదయం 05.07 గంటలకు అదే కెమెరా ప్రకారం, సోహిత్ ఒంటరిగా మంచం మీద నుండి లేచి హాస్టల్ గది నుండి ఇతర విద్యార్థులు నిద్రిస్తుండగా బయటకు వెళ్లాడు. 1.7.2023 ఉదయం 5.08 గంటలకు కెమెరా 16 ప్రకారం, చనిపోయిన సోహిత్ హాస్టల్ గదినుండి వెలుపలికి వచ్చి తర్వాత పై అంతస్తు మెట్లును వేగంగా ఎక్కాడు.1.7.2023 ఉదయం 5.08.23 గంటలకు కెమెరా 10 ప్రకారం, సోహిత్ పై అంతస్తులోని ఇనుప గేట్ వద్దకు వచ్చి, రహస్యం గా ఎవరు లేరని గమనించి అదే సమయం లో గేటు తెరిచి 5వ అంతస్తులోని టెర్రస్ పైకి వెళ్లాడు.7.2023 ఉదయం 5.09 గంటలకు కెమెరా 12 ప్రకారం, సోహిత్ 5వ అంతస్తుకు చేరుకుని, ఆ అంతస్తు ప్రవేశ డిజిటల్ గేటు వద్ద అందుబాటులో ఉన్న కొద్దిపాటి పెద్ద రాయిని తన ఆలోచనకు ఉపయోగించు కోవటానికి ప్రయత్నించాడు అది కుదరక పోవటం తో దానిని అక్కడే వదిలిపెట్టాడు.సోహిత్ 5వ అంతస్తులోని ప్రహరి గోడ దగ్గర ఉన్న ఒక బకెట్‌ని బోర్లించుకుని గోడ ఎక్కాడు. సదరు గోడపై కాలు యొక్క పాదాల మట్టి ముద్రలు గమనించ బడ్డాయి.ఉదయం 5.10 గంటలకు సోహిత్ హాస్టల్ భవనంలోని 5వ అంతస్తు గోడపై నుంచి కిందకు దూకాడు.భవనం మొదటి అంతస్థు దగ్గర వి ఆకారంలో ఉన్న ఇన్సులేటెడ్ విద్యుత్ తీగలపై పడి 6 నుండి 8 నిమిషాల పాటు వేలాడుతూ ఉండి, తర్వాత ఉదయం 5.18 గంటలకు హాస్టల్ ఆవరణలో నేలపై పడిపోయాడు. ఈ దృశ్యం భీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కెమెరా నం.1 లో రికార్డు అయ్యినది. కెమెరా నం.1 సిసి టివి కెమెరా నం.1 ప్రకారం సోహిత్ క్రింద పడిన తర్వాత సుమారు 4 నిమిషాల పాటు అక్కడే పడుకుని ఉండి పోయాడు. ఉదయం సుమారు 05.22 గంటలకు స్కూల్ సిబ్బంది అయిన రియాజ్ సోహిత్ పడి ఉండటం గమనించి, అతని వద్దకు పరిగెత్తి, ఇతర సిబ్బందితో కలిసి సోహిత్ విచారించగా, తనకు కడుపునొప్పి అని తెలపటంతో తన తండ్రి నాగరాజు ఫోన్ నెంబర్ చెప్పగా, వార్డన్ అంజి సోహిత్ తండ్రి నాగరాజుకు ఫోన్ ద్వారా ఉన్న

బ్రహ్మ సాగర్ నీటిని కడపకు తరలించడం దుర్మార్గమైన చర్య

ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమాలు చేపడుతాం - సిపిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : బ్రహ్మసాగర్ నీటిని కడపకు తరలించడం అంటే మైదుకూరు. బద్వేల్ నియోజకవర్గాల ప్రాంతాలను ఎడారిగా మార్చడమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 826 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర ప్రభుత్వ వాటా 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా 70 శాతం నిధులతో కడప నగర ప్రజలకు శాశ్వత త్రాగునీటి పథకానికి బ్రహ్మం సాగర్ నుండి పైప్లైన్ ద్వారా 1.5 టీఎంసీల నీటిని కడపకు తరలించి శుద్ధి చేసిన జలాలను ఇండ్లకు సరఫరా చేసేందుకు గాను అమృత్ పథకం కింద నిధులను దుర్వినియోగం చేయడాన్ని ఆయన వ్యతిరేకించారు. కడప దాహార్తి తీర్చేందుకుగాను గతంలో చేపట్టిన సోమశిల వెనుక జలాల ద్వారా నీటిని తరలించేందుకు ఎస్సిసి పనులు కట్టబెట్టి దాదాపు 25 కోట్లు ఖర్చుపెట్టి పైపులు కూడా వేశారన్నారు. అనేక కారణాల రీత్యా మూలనబడ్డ పనులను పునరుద్ధరించడం ద్వారా ఖర్చు తగ్గడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తరలించొచ్చు అన్నారు. మరోవైపు గాలేరు నగరి పూర్తి ద్వారా - ఎర్ర చెరువు, పెన్నా నది - ఆది నిమ్మాయ పల్లె ఆనకట్ట గ్రావిటీతో త్రాగునీటిని అందించొచ్చు అన్నారు. ఇన్ని అనుకూలమైన పరిస్థితులు ఉన్న సుదూరమైన బ్రహ్మంసాగర్ నుండి ఎత్తిపోతల ద్వారా తరలించడంలో ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో స్పష్టం చేయాలి అన్నారు. కేవలం కాంట్రాక్టర్ల పేర్లతో అధికార పార్టీ నేతల జేబులు నింపుకోవాలని చూస్తే సహించేది లేదన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయే డబ్బుతో పురాతన కాలం నాటి 3 ఇంచి పైపులైను స్థానంలో కుళాయి కనెక్షన్ల ఆధారంగా కొత్త పైపులైన్ తో పాటు అవసరమైన అన్ని ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టి 24 గంటలు నీళ్ళు అందించోచ్చున్నారు. కడప నగర ప్రజల దాహార్తి తీర్చడానికి గతంలో వైయస్ఆర్ సోమశిల రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి నీళ్లను అందించాలని పైపుల నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందన్నారు. అయితే ఆ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఇప్పుడు కొత్త ప్రతిపాదన ప్రకారం బ్రహ్మ సాగర్ నుంచి నీళ్లను తరలించడం వల్ల ఎక్కువ వ్యయం అవుతుందని అదేవిధంగా బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మం సాగర్‌లో నీటి కొరత వల్ల ఇప్పటికే కుందూ నది నుంచి ఎత్తిపోతల పథకానికి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.. ఇంత ఖర్చు పెట్టి బ్రహ్మ సాగర్ కు నీళ్లు వచ్చిన తర్వాత వాటిని రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప.సుదూర ప్రాంతమైన కడప నగరానికి ఈ నీటిని తీసుకు వెళ్లడం అనేది అవివేకం అన్నారు. బ్రహ్మం సాగర్ నుంచి కడప నగరానికి నీళ్లను తీసుకు వెళ్లాలనే ఆలోచనలకు స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి పి బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ